తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 20 మార్చి 2025 | పేజీలు-17

## వర్తమాన కాలపు సామాజిక పరివర్తకుడు మందకృష్ణ మాదిగ

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ సమన్వయంలో జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత



# రేవంత్ స్టైలే వేరు

## ఒక్కొక్కరిని దాటుకుంటూ వచ్చేశారే...



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాల్లో తనకు తిరుగు లేకుండా చేసుకుంటున్నట్లే కనిపిస్తుంది. కనుచూపు మేరలో మరో నేత ఆయనకు పోటీకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఉన్న నలుగురైదుగురు సీనియర్ నేతలు సయితం రేవంత్ రెడ్డి ధాటికి తట్టుకోలేకపోతున్నట్లే కనిపిస్తుంది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య పోటీ తీవ్రంగానే ఉంది. సిద్ధరామయ్యను తప్పించి డీకేను ముఖ్యమంత్రిని చేస్తారన్న ప్రచారం అక్కడ జరుగుతుంది...

## రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ఒక రేషన్ కార్డుకు ఒకరే అర్హులు.
- గరిష్టంగా రూ నాలుగు లక్షల వరకు రుణం
- రుణంలో 60 నుండి 80 శాతం రాయితీ

## జనసంద్రం నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణం

- అంగరంగ వైభవంగా బండ్ల ఊరేగింపు
- హాజరైన ఎమ్మెల్యే సునీతా రెడ్డి, నర్సాపూర్ తాలూకా ఇన్చార్జి ఆవుల రాజారెడ్డి



# రేవంత్ స్టైలే వేరు

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాల్లో తనకు తిరుగు లేకుండా చేసుకుంటున్నట్లే కనిపిస్తుంది. కనుచూపు మేరలో మరో నేత ఆయనకు పోటీకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఉన్న నలుగురైదుగురు సీనియర్ నేతలు సయితం రేవంత్ రెడ్డి ధాటికి తట్టుకోలేకపోతున్నట్లే కనిపిస్తుంది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య పోటీ తీవ్రంగానే ఉంది. సిద్ధరామయ్యను తప్పించి డీకేను ముఖ్యమంత్రిని చేస్తారన్న ప్రచారం అక్కడ జరుగుతుంది. కానీ తెలంగాణలో అలాంటి ప్రచారానికి కూడా తావులేకుండా గ్రౌండ్ వర్క్ ను ముందుగానే రేవంత్ చేసుకున్నట్లు కనిపిస్తుంది.రేవంత్ రెడ్డికి సరిసమానంగా పోటీ పడే నేత ఎవరూ కనిపించకుండా చేసుకున్నారు. సీనియర్ నేతలు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వారు ఉన్నా వారికి అధినాయకత్వం వద్ద ముఖ్యమంత్రి పదవిని చేపట్టేంత స్థాయిలేదన్న రీతిలో ఇప్పటికే కలరింగ్ వచ్చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండుసార్లు పీసీసీ చీఫ్ గా పనిచేసినా పార్టీని అధికారంలోకి తేలేకపోయారు. అది ఆయనకు మైనస్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి అధినాయకత్వం వద్ద మంచి మార్కులున్నప్పటికీ నాయకత్వంపై అనేక అనుమానాలున్నాయి. ఆయన సమర్థతపై సందేహాల వల్లనే ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి రేసులో లేరన్నది నిజమని చెప్పుకోవాలి. ఇటీవల తాను ముఖ్యమంత్రి పదవి రేసులో లేనని స్వయంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపర్చారు.. ఇక మల్లుభట్టి విక్రమార్క కు మంచి మార్కులు ఉన్నప్పటికీ అందరినీ, కలుపుకుని పోయే నేత అయినప్పటికీ, పార్టీని విజయం వైపు నడిపించే శక్తి సామర్థ్యాలు లేవన్నది పార్టీ వర్గాలే అంగీకరిస్తున్న విషయం. ఆయన వ్యక్తిత్వం మంచిదే. అవినీతి ముద్ర లేదు. వివాదరహితుడు. అయితే ప్రజలను ఆకట్టుకునేంత ప్రసంగాలు చేయలేకపోవడం ఆయన బలహీనత. ఆయనకున్నంతలో మధిర నియోజకవర్గం నేతగానే ఎక్కువగా చెలామణి అవుతారు. అంతే తప్ప రాష్ట్ర స్థాయి నేత కాలేరన్నది కాంగ్రెస్ పార్టీ నేతలే అంగీకరిస్తున్న విషయం. అందుకే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క పేరు కూడా రేవంత్ రెడ్డికి సరిసమాన స్థాయిలో లేకపోవడం రేవంత్ కు కలసి వచ్చినట్లుగానే కనిపిస్తుంది.ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తొలి నుంచి పార్టీని నమ్ముకున్న నేత. దశాబ్దాల నుంచి పార్టీలోనే కొనసాగుతుండటం ఆయనకున్న ప్రత్యేకత. ఎన్ని కష్టాలు ఎదురైనా ఆయన పార్టీ జెండాను వదిలిపెట్టలేదు. అయితే కోమటిరెడ్డి దూకుడు మనస్తత్వంతో పాటు ఆయన పదిమందిని ఆకట్టుకునే పరిస్థితి లేదన్నది వాస్తవం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి సయితం స్వయంగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు కొనసాగుతారని చెప్పి సెల్ఫ్ గోల్ వేసుకున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అందుకే ప్రచారం జరుగుతున్నట్లు రేవంత్ రెడ్డి పదవికి ముప్పు ఇప్పట్లో వచ్చే అవకాశం లేదు. క్రౌడ్ పుల్లర్ గా కూడా ఆయనకు పేరుండటం, ఆర్థికంగా, సామాజికంగా బలమైన నేత కావడం అదనపు బలం అని చెప్పక తప్పదు.

# జనసంద్రం నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణం.

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి19**

డప్పుల దరువులు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువతుల నృత్యాలు, యువకుల కేరింతలు పెద్దల భజన కీర్తనలు కోడిపుంజులను బలిస్తాం కోరికలు తీర్చమ్మ ,మేక పొట్టేలను ఇస్తాం మన్నించమ్మ అంటూ నల్ల పోచమ్మ అమ్మవారికి జై అంటూ తునికి అమ్మవారి నామస్మరణతో మార్మోగింది బుధవారం జిల్లాలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా నేడు బండ్ల ఊరేగింపు నేత్ర పర్వంగా కొనసాగింది. జాతర ఉత్సవాలను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో రంగారావు పూజారులు శివప్ప రాజేష్ ,విగ్నేష్ ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు . ఆలయ నిర్వాహకులు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారూ తునికి జాతర మహోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది బండ్ల ఊరేగింపు కార్యక్రమం వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎడ్లబండ్లను దూరాన్ని బట్టి



ఆలయ కమిటీ సీరియల్ నిర్వహిస్తారు .భక్తులు బండ్ల ప్రదర్శనలో పోటీపడుతూ రంగుల రవికలు, అద్దాల చీరలు, కొబ్బరి మట్టలు, కాగితపు పువ్వులు, గంధపు పూల హారాలతో అందంగా ముస్తాబు చేసిన బండ్లను ఊరేగింపుగా తీసుకు వచ్చి ఆలయం చుట్టూ బ్యాండు ,డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకలు,యువకుల నృత్యాలు చేస్తూ ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించేందుకు వివిధ జిల్లాల నుండి భారీగా భక్తులు తరలివచ్చి వీటిని తిలకించిన ఆనంద పునీతులు అవుతారు జాతర ఉత్సవాలు పురస్కరించుకొని ఉదయం అమ్మవారి ఆలయంలో అమ్మవారికి అమృతాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ పూజారులు శివప్ప, రాజేష్,విగ్నేశ్ లు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు తమ కోరికలు ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ముడుపులు కట్టారు అలాగే గండ దీపం తీసి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో వెలిసిన వివిధ దుకాణాలలో మహిళలు చిన్నారులు యువకులు, యువతులు వస్తువులు కొనుగోలు చేస్తూ రంగులరాట్నాలు, పుష్పక విమానాలు ,వివిధ చదరంగపు ఆటలను ఆడి సెలవు తీరుతారు ఆలయ ఈవో రంగా రావు మాజీఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సిబ్బంది భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపు, ఆలయ వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, గ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల ,భారీగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సంగారెడ్డి , మార్చ్ 19 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాలకు జిల్లాలోని అన్ని వర్గాలకు చెందిన నిరుద్యోగ యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ స్వయం ఉపాధి పథకానికి ఒక రేషన్ కార్డుకు ఒకరు మాత్రమే అర్హులు అన్నారు. ఈ స్వయం ఉపాధి పథకం ద్వారా గరిష్టంగా నాలుగు లక్షల వరకు రుణం అందించినట్లు తెలిపారు. తీసుకున్న రుణంలో 60 నుండి 80% వరకు ప్రభుత్వం రాయితీ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుకు ఆధార్ కుల ఆదయ దృవీకరణ పత్రాలు తప్పనిసరి అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏదో ఒక అంశాలలో ఎన్నుకొని స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు ఏప్రిల్ 5వ తేదీ వరకు ఈ పథకం కింద స్వయం ఉపాధి రుణం కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు 400000/- వరకు ఆర్థిక సహాయం అందిస్తోంది.. దీనిలో కనీసం 60 % -80% సబ్సిడీ కూడా అందిస్తోంది.

దరఖాస్తు కు కావాల్సినవి

1. ఆధార్
2. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి (అన్ని కులాల వారికి )
3. పాన్ కార్డు
4. ఫోటో
5. లబ్ధిదారుడి ఫోన్ నంబర్

**ముఖ్య సూచన :** ఒక రేషన్ కార్డులోని సభ్యులలో ఒకరికి మాత్రమే అవకాశం కలదు.

ఉపాధి అంశాలు :

ఏ.వ్యవసాయ అంశాలు

1.ఎద్దుల బండ్లు
2.ఆయిల్ ఇంజిన్
3.పంప్ సెట్
4.ఎయిర్ కంప్రెషర్
5.పత్తి సేకరణ యంత్రం
6.వేరుషనగ మిషన్
7.వర్మీ కంపోస్ట్
8.ఆయిల్ ఫామ్ పంట

ఏ.పశుపోషణ

1. గేదెలు
2. ఆవులు
3. డైరీ ఫారం
4. కోడిగుడ్ల వ్యాపారం
5. చేపల వ్యాపారం
6. మేకల పెంపకం
7. పాల వ్యాపారం
8. పౌల్ట్రీ ఫారం
9. గొర్రెల పెంపకం

ఏ. సొంత వ్యాపారం

1. ఎయిర్ కూలర్ల వ్యాపారం
2. స్టీల్ సామాన్ల వ్యాపారం
3. ఆటోమొబైల్ షాపు
4. బేకరీ షాపు
5. గాజుల దుకాణం
6. హెయిర్ కటింగ్ షాపు
7. బుట్టల తయారీ షాపు
8. బ్యూటీ పార్లర్ షాపు
9. జనరల్ స్టోర్
10. ఇటుకలు తయారీ వ్యాపారం
11. డిష్ టీవీ ల ఏర్పాటు
12. వడ్రంగి షాపు
13. సీసీ కెమెరాల రిపేర్ షాప్
14. ఎలక్ట్రిక్ షాపు
15. ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కేంద్రం వైరింగ్ కేంద్రం
16. మగ్గం టైలరింగ్
17. చెప్పులు అమ్మే దుకాణం
18. పండ్ల వ్యాపార కేంద్రం
19. పండ్ల రసాల దుకాణం
20. బట్టల దుకాణం
21. కిరాణం జనరల్ స్టోర్
22. జనరేటర్ షాప్
23. గిఫ్ట్ ఆర్టికల్ షాప్
24. బంగారు నగల దుకాణం
25. పిండి గిర్ని కేంద్రం
26. హెూటల్ ఏర్పాటు
27. ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు
28. ఐరన్ బిజినెస్
29. లేడీస్ కార్నర్
30. లాండ్రీ షాపు డ్రై క్లీనింగ్
31. పేపర్ ప్లేట్ల తయారీ
32. లైట్స్ డెకరేషన్ సౌండ్ సిస్టం
33. అగరబత్తుల తయారీ
34. మినీ సూపర్ బజార్
35. మెడికల్ అండ్ జనరల్ స్టోర్
36. ఆటో టిఫిన్ సెంటర్
37. మోటార్ మెకానిక్
38. మోటార్ అండ్ పైప్ లైన్
39. మటన్ షాపు
40. పాన్ షాపు
41. పేపర్ బ్యాగుల తయారీ
42. ఫోటో అండ్ వీడియో షాపు
43. పిండి గిర్ని
44. ఫిల్టర్ వాటర్ కేంద్రం

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

**– ఆందోల్ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు**

**అందోలు, మార్చి19 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరుగారంటీల హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల బిజెపి నాయకులు అందోల్ తాసిల్దార్‌కి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శివచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఏ హామీల పేరుతో అయితే ఓట్లు అడిగిందో ఆ హామీలు వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందని విమర్శించారు. తెల్లారే ఇస్తానన్న రేషన్ కార్డులు కూడా ఇప్పటివరకు అప్లికేషన్లు స్వీకరణ ధశలోనే ఉండడం కాంగ్రెస్ పార్టీ పనితనానికి నిదర్శనం అన్నారు. అమలు సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాయిదాల మీద వాయిదాలు వేస్తూ



కాలం వెళ్ళదీస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే దాకా ప్రజల పక్షాన పోరాడుతామని అందుకోసం అవసరమైతే ఉద్యమాలు కూడా చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ జెడ్పిటిసి భూమయ్య, సీనియర్ నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# వర్తమాన కాలపు సామాజిక పరివర్తకుడు మందకృష్ణ మాదిగ

**– వర్గీకరణ విజేత మందకృష్ణ మాదిగ**
**– డప్పోల్ల రమేష్, ప్రముఖ కవి-రచయిత**

**జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ సమన్వయంలో జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు అతిథి గృహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదిగల ఉద్యమ నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, రచయిత వేల గొతులు లక్షల డప్పులు మహా కళా ప్రదర్శన రాష్ట్ర కో- ఆర్డినేటర్ డప్పోల్ల రమేష్ హాజరయ్యారు. పాలాభి షేకం అనంతరం ఆయన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. మాదిగ అమర వీరుల స్వప్నం వర్గీకరణ. కనుక ఈ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయం అమర వీరులకు అంకితం అని అన్నారు. మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీ కరణను సాధించడం హర్షనీయ మన్నారు. ముప్పై ఏళ్లుగా ఉద్యమాన్ని నడిపిన అలిసిపోని నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఆయన చెప్పిన మాటను శాసనంగా భావించి నిర్విరామంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కార్యకర్తలందరికీ అభినంద నలు తెలియజేశారు. దండోరా




ఉద్యమం ఒక చారిత్రాత్మక విజయాన్ని సాధించింద ని అన్నారు. ఈ ఉద్యమాన్ని నడిపి విజయతీరాలకు చేర్చిన మందకృష్ణ మాదిగ వర్తమాన కాలపు సామాజిక పరివర్తకుడిగా, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజేతగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు టింకు, మైఖేల్, రవి కుమార్, నిర్మల్, ప్రభాకర్, సుదీష్, రమేష్, దయానంద్, పద్మారావు, నవీన్ కుమార్, రాయికోటి నర్సింలు, మాచి కొడుకు రత్నం, ప్రకాష్ మాదిగలు ఎంఈఎఫ్ నాయకులు రాంచందర్, వరాల్, ప్రవీణ్, సుధాకర్, శివకుమార్, జయరాజ్, మోజెస్, మోహన్ మాదిగలు మరియు నాయకులు సురేష్, రాజు, మధు, శివప్ప, జాన్, శ్రీనివాస్, సంగన్న, పెంటన్న, పక్షిరాజు, పవన్, రవి, సురేష్, జైపాల్, ప్రణయ్, ప్రిన్సీ, షాలేమ్, మనోజ్, సంపత్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, హాల్ టికెట్ల అందజేత

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షకు సిద్ధమౌతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల ను గ్రామ వాస్తవ్యులు భవాని నగేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని వారు అన్నారు. ఈ పరీక్ష సమయాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి పొలం పనులు చెప్పకుండా విద్యార్థులు చదువుకోడానికి పూర్తిగా సహక రించాలని వారు అన్నారు. ఇలా విద్యార్థులకు తమ సహాయాన్ని అందించిన భవన్ నగేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వప్న మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొటంగారి




యాదమ్మలు శాలువాతో భవాని నగేష్‌ను సన్మానించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, అశోక్, దశరథ్ ,లత, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు నెలకు రు.2500, తులం బంగారం ఉట్టి మాటేనా

**– టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ యువ నాయకుడు మహమ్మద్ సోహెల్**

**జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )**



మహిళలకు నెలకు రు.2500, తులం బంగారం ఉట్టి మాటేనా టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ యువ నాయకులు మహమ్మద్ సోహెల్ ఒక ప్రకటనలో మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాలను మోసం చేసిందని శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవ్వడం కుదరదు అని చెప్పడం ఏంటాని యావత్తు తెలంగాణ మహిళలకు నెలకు 2500, కళ్యాణమస్తు క్రింద తులం బంగారం ఇస్తామని గద్దెనెక్కిన క మోసం చేయడం ఏంటాని ప్రశ్నించారు. 15 నెలలైనా ఈ హామీ లు ఎందుకు నిలబెట్టుకోవట్లేదని నిలదీశారు. రాష్టంలో 51%ఉన్న మహిళాలు ప్రభుత్వం నికి సరైన సమయం లో బుద్ధి చెబుతారని ఆడపిల్లల ఉసురు ఊరికే పోదాన్ని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ మ్యూలం చెలించుకోక తప్పదని టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ యువ నాయకులు మహమ్మద్ సోహెల్ అన్నారు.

# చారిత్రాత్మకమైన ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీ, మండలిలో ప్రవేశ పెట్టే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా

**– వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**
**– స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి**



**అందోలు, మార్చి19 (ప్రజాజ్యోతి):**

ప్రతిష్టాత్మకమైన ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీ, మండలిలో ప్రవేశపెట్టే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి అన్నారు. రాష్ట్ర చట్టసభల్లో బిల్లు పాస్ కావడం పట్ల దళిత సంఘాల నాయకులు బుధవారం మంత్రి దామోదర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ స్పందిస్తూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఉభయసభల్లో ప్రవేశపెట్టే అవకాశం తనకు రావడం తన అదృష్టంగా భావిస్తు న్నానని, దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఈ వర్గీకరణ బిల్లును ఆరు నెలల్లో నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. వర్గీకరణ కోసం పోరాడిన అమరవీరులను మాదిగ సమాజం గుర్తుంచుకుంటుందని, అమరవీరుల కుటుంబాలను బాధపడే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని సీఎం రెవంత్ రెడ్డి స్వయంగా చట్టసభలో చెప్పారని గుర్తు చేశారు. ఈ విషయమై మంత్రి దామోదర స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు

గద్వాల మార్చి 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగిసినట్లు చీఫ్ సూపరింటెంట్ గోవర్దన్ శెట్టి ,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీరాములు తెలిపారు. బుధవారం పరీక్షా సెంటర్‌ను సిట్టింగ్ స్క్వాడ్ బృందం నల్లన్న మరియు బాలస్వామి పరిశీలించగా, పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. బుధవారం పరీక్షలో భాగంగా మొదటి సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్య శాస్త్రం సబ్జెక్టులకు జరిగిందని ఇందులో భాగంగా పరీక్షా సెంటర్ కు 105 మంది విద్యార్థులను కేటాయించగా 98 మంది హాజరైనట్లు 7 మంది గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు.

## నూతనంగా నియమితులైన అధ్యాపకులకు స్వాగత సన్మానం



గద్వాల మార్చి 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతనంగా నియమితులైన అధ్యాపకులను ఆహ్వానించి వారికి సన్మానం చేసి గ్రీన్ పెన్ను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడు తూ, ఈ కళాశాల పేద విద్యార్థుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసినందువల్ల వెనుకబడిన మన మండలం,జిల్లాలోని విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధి చేయడానికి అందరూ కంకణ బద్ధులై పని చేయాలని సూచిస్తూ రాబోయే సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి ఉత్తీర్ణత పెంచడానికి కృషి చేయాలన్నారు .కొత్తగా వచ్చిన అధ్యాపకులలో మాధురి (మ్యాథ్స్),రాఘవేంద్ర (ఎకనామిక్స్), సుధాకర్ (బోటనీ),నీలవేణి (జువాలజీ),ఈ కార్య క్రమంలో సీనియర్ అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్ గోవర్ధన్ శెట్టి, నరసింహులు,భాగ్యలక్ష్మి, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేయడం జరిగింది.

## దాహం తీర్చుతున్న మాజి ఎంపిటీసి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి19:

నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలో గత మూడు రోజులుగా కొత్తపల్లి మండల కేంద్రమునకు మిషన్ భగీరథ నీరు నిలిచి పోవడంతో త్రాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసి అనితా చెన్నయ్య స్పందించి తన సొంత పొలంలో వేసుకున్న వరి పంట ఎండి పోతున్నా కూడా లెక్క చేయకుండా గ్రామ ప్రజలకు ట్యాంకర్ల ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు తాగు నీరు అందించి దాహం తీర్చుతుండడంతో గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నారు.

## ఉపాధి హామీ పనులలో ఎలాంటి లోపాలు లేకుండా పనులను సమర్థవంతంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల మార్చి 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):



మల్దకల్ మండలం పెద్దొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను ద్విచక్ర వాహనంపై వెళ్లి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ పరిశీలించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం .సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్దకల్ మండలం లోని పెద్దొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రతి పనికి సంబంధించిన వర్క్ ప్రొఫైల్, ఖర్చు అంచనాలు, నిర్వహణ విధానాలను అధికారుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రిజిస్టర్లు, వర్క్ ప్రొఫైల్ వివరాలు, పనుల నిర్వహణ తీరు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.అన్ని రికార్డులు సక్రమం గా నిర్వహించాలనీ, ప్రతి పనికి సంబంధించిన వివరాలు పూర్తిగా నమోదు చేయాలని, అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతానికి జరుగుతున్న పనుల నుంచి పూర్తయిన పనుల వరకు అన్ని వివరాలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.ఉపాధి హామీ పనులలో ఎలాంటి లోపాలు లేకుండా పనులను సమర్థంగా నిర్వ హించాలని ఆదేశించారు. తదనంతరం, కలెక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి నర్సరీని పరిశీలించారు .మొక్కల పెరుగుదల కోసం సరైన సంరక్షణ చర్యలు తీసుకోవాలని, రోజూ నీరు పోసి సంరక్షించాలని సూచించారు .కంపోస్ట్ పిట్ పనులను పరిశీలించి, వ్యర్థాల నిర్వహణను మెరుగు పరచాలని అధికారులకు సూచించారు. గ్రామంలో డ్రైనేజ్ లీకేజీ సమస్యల పైనా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే సమస్యను పరిష్కరిం చేలా తగిన చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశిం చారు. పశువుల షెడ్‌ను పరిశీలించి,పశుసంవర్ధన ప్రమాణాలు మెరుగు పర్చేందుకు ఆహారం, తాగునీరు, పరిశుభ్రత సమర్థంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం మల్దకల్, అమరాయి గ్రామాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధి కారులకు ఆదేశించారు. కుర్వపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న పౌల్ట్రీ షెడ్ల పనులను పరిశీలించి, పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు ఆంజనేయ రెడ్డి, ఉమాదేవి,పంచాయతీ రాజ్ డి.ఈ కబీర్ దాస్,ఏపీఎం సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు,ఇంజినీరింగ్ అధికారులు,పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే కార్మికులకు 7వ తేదీ లోపు జీతాలు చెలించాలి.

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్

కుత్బుల్లాపూర్ మార్చ్ 19(ప్రజా జ్యోతి)



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతలు సమయానికి రాకపోవడం వల్ల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షాబీర్ అలీకి ఏఐటీయూసీ నాయకులు పోలాభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, ఏఐటీయూసీ మున్సిపల్ రంగం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాథ్ రావు ముఖ్య అధితిగా హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతం ఆలస్యంగా వస్తుంది. దాని వాళ్ళ వారు ఇల్లు కిరాయిలు ఇతర నిత్యా వసరాలకు ఇబ్బంది కలుగుతుంది కనుక కనీసం ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాల్ని డిమైండు చేశారు. జీతభాత్యాల, వేతనాల చట్టం ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోపే చెలించాలని వారు గుర్తు చేశారు. కనుక వెంటనే జీతాలు చెలించాలని వారు డిమైండు చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు చెప్పులు, చీపురులు, మిగతా కిట్ ఇవ్వాలని వారు కోరారు.

## సీసీ రోడ్డు పనులు ఆగిపోవడంతో శివానగర్ ప్రజల ఆవేదన వ్యక్తం స్పందించని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు.

కుత్బుల్లాపూర్ మార్చ్ 19(ప్రజా జ్యోతి)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివ నగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభమై చాలా రోజులు కావస్తుందని పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ నాలుగు ఐదు సార్లు సంబంధిత అధికారులు డిప్యూటీ కమిషనర్ ని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని, డి .ఈ ని, డివిజన్ ఏఈ తో సూచించడం జరిగింది. కానీ శివానగర్‌లో జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్ పనులను జరగకుండా ఆపాలని కొంతమంది అధికార పార్టీ నాయకులు ఫోన్లు చేసి పనులు నిలిపివేయాలని కోరినారని అధికారులు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌కి తెలియజేయడం జరిగింది. కావున గాజులరామారం సర్కిల్ –26 డిప్యూటీ కమిషనర్ ఇప్పటికైనా స్పందిం చి జగద్గిరిగుట్ట డివిజన్ లోని శివానగర్ లో సీసీ రోడ్డు పనులు సంబం ధిత అధికారులకు తెలియజేసి తక్షణమే పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ జగన్ కోరినారు. సిసి రోడ్ పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున జోనల్ కమిషనర్ ఆఫీస్ ఎదురుగా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శివనగర్ అధ్యక్షులు నాగరాజు, డ్. విట్టల్, భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ స్కూల్  విద్యార్థులకు పరీక్ష కి ప్యాడ్లు మరియు జామెంట్రి బాక్స్ పంపిణీ

**– మొయినాబాద్ మండల్ మాజీ ఉపాధ్యక్షులు గన్నేపాగ నర్సింగ్ రావు**

**మొయినాబాద్ మార్చ్ 19 ( ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండలం చిన్నామంగళారం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్.వెంకటయ్య గారి ఆద్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షకి  ప్యాడ్స్, జామెంట్రి బ్యాక్స్, పెన్నులు ఉచితంగా పంపిణీ చేసిన మొయినాబాద్ మండల్ కాంగ్రెసు పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గన్నేపాగ నర్సింగ్ రావు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతోనే అన్ని రంగాలలో అవకాశాలు ఉన్నాయని ఎంతటి కష్టమైన ఇష్టంగా చదివి మన భవిష్యత్ ను బంగారు బాటల వైపు నడిపించాలని అన్నారు. అంతే కాకుండా కన్న తల్లి దండ్రులకు మరియు మన గ్రామానికి,మంచి పేరుతో పాటు భవిష్యత్‌లో సమసమాజ స్థాపనకు మీ వంతు కృషిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో  ఉపాధ్యాయ బృందం,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు చైర్మన్ శంకరయ్య, భ్యాగరి రాములు,నాగుల పల్లి రాములు,బట్టు మల్లేష్, కొంగండ్ల యాదయ్యా,బొర్ర శంకర్,మొండి ఆనందం,గ్రామ





యువ నాయకులు గడ్డమీది విష్ణు గౌడ్,ఆవిషిపేట ఆంజనేయులు, ప్రొద్దటూరి భిక్షపతి, పులగూర్ల శ్రీకాంత్ రెడ్డి, తలారి రాజు, నడిమింటి రాములు, ఆలూరి రాములు, బట్టు రాంచెందర్, గన్నేపాగ దన్ రాజ్, నడిమింటి రత్నం, గన్నేపాగ ప్రసాద్,నడిమింటి పాండు, వడ్డే గొట్టయ్యా, తలారి శ్రీను, నాగులపల్లి శివ శంకర్,త్యామ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు చరిత్రతాత్మకం

**– మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాల కృష్ణారెడ్డి**

**మొయినాబాద్ మార్చ్ 19 (ప్రజా జ్యోతి)**

ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయానికి పునాదని, ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకమని మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు 42 పెంచడం, ఎన్నో ఏళ్ల ఎస్సీవర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాడం చరిత్రాత్మమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోంది అనడానికి ఈ రెండు బిల్లులే నిద్మనమన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ అంశాల్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చెరగని ముద్రవేశారని బొక్క బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాలు గా ఉద్యమలు జరిగాయని గుర్తుచేశారు. ఈ కేసు రాజ్యాంగ ధర్మాసనం ఎదుటకు వచ్చినప్పుడు మంత్రి దామోదర్ రాజనర్సింహ్మాతో పాటు ఎస్సీ ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపించి న్యాయపరమైన చిక్కుల్ని తొలగించడంలో సీఎం కీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఈ అంశంపై ఏకసభ్య కమిషన్ ను నియమిస్తూ ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. బీసీలకు విద్యా సంస్థల్లో ప్రవేశాలు, నియామ కాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేన్లను 42 శాతానికి పెంచుతూ ఉభయ సభలు తాజాగా ఆమోదం తెల



పడం చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని ప్రజాపాలన ద్వారా పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని కూడా చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకునేందుకు అందరూ సమయత్తం కావాలని సూచించారు. మరో ఐదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ చట్టం

**– మాసపాక యాదగిరి జేఏసీ మండల అధ్యక్షులు**

**– పోసాన్ పల్లి రాజు ఎంఆర్పిఎస్ జగదేవపూర్ మండల అధ్యక్షులు**

**– మచ్చ గణేష్ ఎంఆర్పీఎస్  జగదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి**


**జగదేవపూర్: మార్చి 19 (ప్రజాజ్యోతి)**

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానాన్ని స్వాగతిస్తున్నా ము తెలంగాణ మాదిగ అమరవీరుల ప్రాణ త్యాగం అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం మండల కేంద్రమైన జగదేవపూర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు సమర్పించి నివాళులర్పించడం జరిగింది. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోసాన్ పల్లి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జగదేవపూర్ మండల అధ్యక్షులు, మాసపాక యాదగిరి మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటమే ఎస్సీ వర్గీకరణ విజయానికి నాంది అని తెలియజేయడం జరిగింది. ఎందరో మాదిగ అమరుల త్యాగం మరువలేదు అన్నారు. మందకృష్ణ మాదిగ గారిని జాతి ఎప్పుడు మరవదని వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియ జేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపడం ధన్యవాదములు తెలుపడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గౌరవ మంత్రి దామోదర్ రాజా నరసింహ  మంత్రివర్గ ఉప సంఘానికి ఏక సభ్య కమిషన్ షమీం అత్తర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో



చట్టబద్ధత కల్పించడానికి సహకరించిన వివిధ రాజకీయ అన్ని రాజకీయ పార్టీలకు కుల సంఘాలకు ప్రజా సంఘాలకు మేధావులకు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అనంతరం మిఠాయి పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంజేఫ్ జిల్లా అధ్యక్షులు గుర్జకుంట రామస్వామి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్, దప్పు సాయి, మండల ప్రచారకార్యదర్శి పైసా స్వామి, బైండ్ల సంఘము మండల కన్వీనర్ బండ్ల చిరంజీవి, జేఏసీ ఉపాధ్యక్షులు గడ్డం సురేందర్, కర్రే పద్మ రావు, కర్రే తిరుపతి, లింగారి కరుణా కర్, ఎమ్మార్పీఎస్ కోశాధికారి కూడారపు బాబు, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి రవీందర్,  తూర్కపల్లి అరుణ్, కర్రే కిరణ్, నిర్మల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే అశోక్, ఇటిక్యాల గ్రామ అధ్యక్షులు కడప కుమార్ తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షులు పోసాన్ పల్లి రమేశ్ తిగుల నర్సాపూర్ అధ్యక్షు లు మాసపాక యాదగిరి జంగారెడ్డిపల్లి అధ్యక్షులు నర్సింలు మునిగడప అధ్యక్షులు సతీష్ దౌలాపూర్ గ్రామ అధ్యక్షులు నాగరాజు  వటిపల్లి రాములు, ఎల్లయ్య తిమ్మాపూర్ కిష్టయ్య, స్వామి, వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాలొగొన్నారు.

# శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 19(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఇందిరా గాంధీ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గోని అమ్మవారిని దర్శించుకున్నారు..అనంతరం గుడిలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరిం చారు. అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారం భోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, గోపాల్ యాదవ్, మోహన్ గౌడ్, నవాజ్, మడికే విజయ్ , నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి బ్లాక్ సేవాదళ్ అధ్యక్షుడిగా మహమ్మద్ అజామ్ నియమం

**– టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా ధన్యవాదాలు**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 19(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిబ్లాక్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమి ంచబడిన మహమ్మద్ అజామ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# ఘనంగా గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ శాలువా కప్పి, కేక్ కట్ చేసి గణేష్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందు ముందు మరెన్నో వేడుకలు జరుపుకొని జీవితంలో, రాజకీయాల్లో పైకి రావాలని రవికుమార్ యాదవ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, కొంచె శివరాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి

**హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**




అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి19( ప్రజా జ్యోతి )

కాలనీల పర్యటనలో భాగంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీలో పర్యటించారు. కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు శ్రీనివాస కాలనీ నుండి శ్రీ పద్మావతి కాలనీ ప్రధాన రోడ్డు మార్గంలో వరద పైప్ లైన్ పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచి కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారని, కాలనీవాసులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్యాణ్ మాట్లాడుతూ వర్షా కాలంలోపు శ్రీనివాస కాలనీ నుండి శ్రీ పద్మావతి కాలనీ ప్రధాన రోడ్డు మార్గంలో వరద నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టే విధంగా తన వంతు కృషి చేస్తానని, కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. హయత్ నగర్ డివిజన్ పరిధిలో కాలనీవాసులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్, చంద్రశేఖర్, జగన్మోహన్, ఆది రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చాట్లపల్లిలో తాగునీటికి సమస్య

జగదేవపూర్: మార్చి19(ప్రజాజ్యోతి)



జగపూర్ మండలం చర్లపల్లి గ్రామంలో గత నాలుగైదు రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నుండి తాగునీరు రాకపోవడంతో గ్రామంలో తాగు నీటి సమస్య ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. తాగునీటి సమస్య తీర్చాలని సంబంధిత అధికారులను కోరగా ఎవరు పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రతిరోజు పంట పొలాల నుండి నీరును తీసుకురావడానికి నానా ఇబ్బందులు పడు తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అసలే వేసవికాలం తాగునీటి సమస్య ఏర్పడడంతో అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ అందజేత

చిన్నకోడూర్ మార్చి 19(ప్రజా జ్యోతి):




మిత్రుని జ్ఞాపకార్థం 1999-2000 బ్యాచ్ విద్యార్థుల చేయూత అకాల మరణం పొందిన మిత్రుని జ్ఞాప కార్థం. రామంచ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ, నోట్ బుక్స్ అందించి మిత్రుత్వాన్ని చాటుకున్నారు. బుధవారం రామంచ ఉన్నత పాఠశాల 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఇటీవల అకాల మరణం చెందిన ఎడ్ల శ్రీకాంత్ రెడ్డి జ్ఞాపకార్థం 15 వేల విలువగల సామాగ్రిని 225 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎస్ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు అందించిన చేయూతను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమాలో ప్రధాన ఉపాధ్యా యులు సత్తవ్వ, అబ్దుల్ షరీఫ్, అమ్మ కమిటీ చైర్మన్ భారత మ్మ, మిత్రబృందం సభ్యులు బాలస్వామి, సుధాకర్, నాగరాజు, కనకయ్య ఎల్లం, రాజేశం, నాగరాజు ,యాదయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.బి.నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతపై నికృష్టపు ఆరోపణలు మానుకోవాలి

**- బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్లది అసంబద్ధ సంబంధం**

**- కలెక్షన్ కింగ్‌లుగా మారిన బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్లు**

**- కాంగ్రెస్ ఇన్‌చార్జి చేతిలో కీలుబొమ్మలు బీజేపీ కార్పొరేటర్లు**

**- ఎల్.బి.నగర్ నియోజకవర్గ మహిళా భారస అధ్యక్షురాలు ఆలేటి రంగేశ్వరి**

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి19( ప్రజా జ్యోతి )

నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిపై నికృష్టపు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్,బీజేపీ కార్పొరేటర్లపై ఎల్.బి.నగర్ నియోజకవర్గ మహిళా భారస అధ్యక్షురాలు ఆలేటి రంగేశ్వరి మండిపడ్డారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన బీజేపీ ,కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై బురద జల్లడమే ప్రధాన అజెండాగా పని చేస్తున్నారని దుయ్యబట్టారు.కార్పొరేటర్లుగా గెలిచిన ప్పటి నుంచి ఒక్కటంటే ఒక్క పని కూడా సొంతంగా చేయించలేని వెన్నెముక లేని బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రజల దృష్టి మరల్చడానికి ఎమ్మెల్యే పై అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారన్నారు. సిద్ధాంతపరంగా పూర్తి వైరుధ్యాలున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్పొరేటర్లు ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో మాత్రం చెట్టాపట్టాలు వేసుకోవడంలోని మతలబు ఏమిటో నియోజకవర్గ ప్రజలకు తెలుసునన్నారు.ప్రజా జీవితంలో సుదీర్ఘ అనుభవమున్న సుధీర్‌రెడ్డి పై అనవసరపు ఆరోపణలు చేస్తే తామేదో పెద్దవాళ్లము అయిపోతామనుకోవడం బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్ల అవగాహన లేమికి నిదర్శనమన్నారు. తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడం కొరకు ఎమ్మెల్యేపై అనవసరపు ఆలోపణలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కనుసన్నల్లో పని చేస్తున్న బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్ల తతంగాన్ని మొత్తం నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినపుడు కర్రు కాల్చి వాత పెడతారన్నారు.ప్రజా సమస్యలను గాలికొదిలేసిన బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు కలెక్షన్ కింగ్‌లుగా మారిపోయారన్నారు. తమ తమ డివిజన్‌లలో ఎక్కడ కొత్తగా ఇల్లు నిర్మించాలన్నా కార్పొరేటర్లకు తాయిలాలు ముట్టజెప్పాల్సి ఒదేనన్నారు. కార్పొరేటర్ల చేయి తడపనిదే ఇటుక పెట్టే పరిస్థితి లేదన్నారు. ఒక మహిళా కార్పొరేటర్ ఎప్పుడు ఏ పార్టీలో ఉంటుందో ఆమెకే తెలియదన్నారు.



దాదాపు నాలుగు సంవత్సరాల కాలంలో ముచ్చటగా మూడు పార్టీలు మారిన గొప్ప మహానటి ఆమె అన్నారు. వానా కాలం, ఎండాకాలం, చలి కాలం మాదిరిగా ఆ మహిళా కార్పొరేటర్ కు మాత్రం ప్రత్యేకంగా ఎన్నికల కాలం ఉంటుందన్నారు. మహిళను కాబట్టే తనను అవమాని స్తున్నారని చీటికి మాటికి గగ్గోలు పెట్టే సదరు మహిళా కార్పొరేటర్ చేసే పనులు మాత్రం సిగ్గుచేటన్నారు .ప్రతీ విషయంలో తన సామాజక వర్గాన్ని తెరమీదకు తెచ్చే మహిళా కార్పొరేటర్ చేసే పనులు ఎలాంటివో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని రంగేశ్వరి సూచించారు .నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చేతిలో కీలు బొమ్మల్కైన బీజేపీ ,కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆడుతున్న తోలు బొమ్మలాట తతంగం మొత్తాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఆకాశంపై ఉమ్మి వేస్తే తమ మీదనే పడుతు ందనే విషయాన్ని గుర్తెరిగి,ఇప్పటికైనా శిఖర సమానుల్కైన సుధీర్‌రెడ్డి పై అనవసరపు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్,బీజేపీ కార్పొరేటర్లకు సూచించారు. లేదంటే ప్రజల చేతిలో ఛీత్కారానికి గురికాక తప్పదని రంగేశ్వరి హెచ్చరించారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడులు పంపిణీ చేసిన రాంసాగర్ గ్రామ యువకులు

రాయపోల్ మార్చి 19 ప్రజా జ్యోతి:

రాయపోల్ మండలంలోని రాం సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన యువకులు కాసా కిష్టయ్య దండు జగన్‌లు మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఐదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఎల్లవేళలా కృతజ్ఞతగా ఉంటామని వారి సహకారంతో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత చదువులు చదువుకోవాలని విద్యార్థులకు ఆయన అన్నారు. అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదని ప్రభుత్వ పాఠశాల లో చదివే పేద విద్యార్థుల కోసం ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ చేసిన వారికి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు విద్యార్థులకు పరీక్షా




ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోవర్ధన్ సిఆర్ పిలు స్వామి యాదగిరి పాఠశాల బృందం విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చొరవ తోనే కూడవెల్లి కి గోదావరి జలాలు

**- మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

తొగుట మార్చ్ 19 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ ప్రధాత, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ తోనే కూడవెల్లి వాగుకు గోదావరి జాలాలతో జలకళ వొచ్చిందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. కూడవెల్లి వాగు లోకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి కి స్పందించి నీటిని విడుదల చేసిన రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, విడుదల చేయించిన ఎమ్మెల్యే కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వొస్తేనే మన కరువు గోస తీరుతుందని చెప్పిన కెసిఆర్ కేవలం మూడేళ్ల లో కాళేశ్వరం నుండి కొండపోచమ్మ ప్రాజెక్టు వరకు పూర్తి చేసి గోదావరి జలాలను పారించడం జరిగిందన్నారు. కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యి అన్నట్లు ప్రాజెక్టులు నిర్మించి, నీళ్లతో ఉన్నప్పటికీ కేవలం గేట్లు విడవడానికే ప్రభుత్వంకు కష్టమవుతుందన్నారు. మల్లన్న సాగర్ నిర్మించిన తర్వాతే గోదావరి జాలలతో జీవనదిగా మారిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం కు రైతులపై చిత్త శుద్ధి లేదని, రుణమాఫీ అసం



పూర్తిగా అమలు చేశారని, రైతుబందు సక్రమంగా వేయలేదన్నారు.. ప్రభుత్వంలు వొస్తుంటాయి పోతుంటాయి కానీ, ప్రజల కోసం చేసిన పనులే కలకాలం నిలిచిపోతాయన్నారు.. రాజకీయ విమర్శలు పక్కన పెట్టి ప్రాజెక్టుల ఉప కాలువలు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నారు.. మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగులోకి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని తెలిపారు. వాగు ప్రవహిసు ్తన్నందున వాగు పరివాహక రైతులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# ఏడుపాయల్లో భక్తుల సౌకర్యార్థం రాజ గోపురం నుండి గుడి వరకు చలువ పందిల్లు

**– ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి- 19

వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంగా రాజగోపురం నుండి గుడి వరకు చలువ పందిళ్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని,కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత తహసిల్దార్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. దేవాలయ ప్రాంగణం అంతా కలియతిరిగి భక్తులు దర్శనానికి ఏ రోజు ఎంత మంది వస్తున్నారు, మంగళ, శుక్ర, ఆదివారం భక్తుల రద్దీ, సౌకర్యాల గురించి కలెక్టర్ ఆలయ నిర్వాహకులు, తహ సిల్దార్‌ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో భక్తులకు ఎండ నుండి ఉపశమనం కలిగించడం కొరకు త్రాగునీరు .చలువ



పందిళ్లు నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు ఉపయోగాలకు తీసుకురావాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సౌకర్యాల పై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట తహసిల్దార్ సతీష్, ఆలయ ప్రధాన పూజారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,బీసీ బిల్లు చరిత్రాత్మకం ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**–డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి..**

నారాయణఖేడ్:

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత, బీసీలకు రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం తెలంగాణా అసెంబ్లీలో ప్రతిష్ఠాత్మకమైన దాని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ రాజీవ్ చౌరస్తా వద్ద డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు , తెలంగాణలో ఓబీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి దాని అన్నారు. అదేవిధంగా శాస్త్రీయంగా ఓబీసీల సంఖ్యను లెక్కించి వారి సమాన భాగస్వామ్యాన్ని నిర్ధారించేందుకు 42% రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించారన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం జరిగిందని, యువ వికాస్ పథకం ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా షెడ్యూల్ కులాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలు అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ వివా వికాస పథకంలో భాగంగా అన్ని కులాల వారి స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తుంది దీనిలో కనీసం 60% నుండి 80% సబ్సిడీ కూడా అందిస్తుంది కావున మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్





పట్లోల సంజీవరెడ్డి. పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ పిలుపు మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చేర్మెన్ షాదుల్ సాబ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చేర్మెన్ శంకర్ సెట్, పిఎసిఎస్ చైర్మన్అశోక్ రెడ్డి , బంజారా సేవల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్ చౌహాన్,శంకర్ ముదిరాజ్ శ్రీకాంత్ రెడ్డి,తోసిఫ్,మజర్,పవన్, శ్రీనివాస్ రెడ్డి,విఠల్ రెడ్డి, పండరి రెడ్డి,రాంరెడ్డి, ఆనంద్, నెహ్రూ,శ్రీనివాస్ రాథోడ్, సంగ్రామ్,కిషన్ రాథోడ్, శంకర్ నాయక్, కాషాయ్య,మాణిక్యం,విష్ణువర్ధన్ రెడ్డి సురేష్,మాధవ్ రావు, అంజయ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లను తొలగించడానికి ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానించాలి

**- ఏకాభిప్రాయం వ్యక్తపరిచిన పార్టీల ప్రతినిధులు**

అందోలు, మార్చి 19 (ప్రజాజ్యోతి)

అందోల్ తాసిల్దార్ విష్ణు సాగర్ అధ్యక్షతన బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన పార్టీల ప్రతినిధుల సమావేశంలో బోగస్ ఓట్లను తొలగించడానికి ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానించాలని పార్టీల ప్రతినిధులు అంతా ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఓటరు జాబితాలో సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, బోగస్ ఓటర్ల తొలగింపు తదితర అంశాలపై విష్ణు సాగర్ ప్రజా ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు అంతా ఏకాభిప్రాయాన్ని వ్యక్త పరచడంతో పాటు తమ వినతులను తాసిల్దార్ ముందు ఉంచారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరినీ ఒకే చోట చర్చాలని కోరారు. డబల్ ఓట్లను తొలగించాలని, ఏ వార్డులోని ఓటర్లను అవార్డులోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని



పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, బిఎస్పి, పార్టీల ప్రతినిధులు శివరాజ్, లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేశం, శివచందర్, విద్యాసాగర్, నర్సింలు, బుచ్చయ్య, నాయబ్ తహశీల్దార్ సాగర్ మధుకర్ రెడ్డి, నాయబ్ తహశీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు దేశాయిపేట నాగరాజు శర్మ

మెదక్( ప్రజాజ్యోతి)



జిల్లా బ్రాహ్మణ సంఘం జిల్లా ఎన్నికలు మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని దేవి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ ఎన్నికలకు గాను ముఖ్య అధితిగా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ శర్మ సమక్షంలో మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికల అధికారులు సోమయాజుల రవేంద్ర శర్మ, సీనియర్ పాత్రికేయులు డి జె శర్మ , మధుశ్రీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులు గా బ్రహ్మ శ్రీ శాలక రాజశేఖర్ శర్మ , జిల్లా కార్యదర్శిగా బ్రహ్మశ్రీ కాశినాథ్ రావు , ఉపాధ్యక్షులుగా బ్రహ్మశ్రీ దేశాయిపేట నాగరాజు శర్మ కోశాధికారిగా బ్రహ్మశ్రీ హరికృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా నూతన కమిటీకి మెదక్ డివిజన్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేశాయిపేట లింగమూర్తి శర్మ , ప్రధాన కార్యదర్శి వైద్య శ్రీనివాస్ శర్మ , రాష్ట్ర సంఘం తరపున వైద్య ప్రభాకర్ శర్మ అభినందనలు తెలిపారు.

# విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

**–డీఎస్పీ వెంకట్ రెడ్డి...**

నారాయణఖేడ్:



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని నారాయణ ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం నాగల్ గిద్ద మండల పరిధిలోని మోర్గి మోడల్ పాఠశాల లో ఏర్పాటు చేసిన వార్షికోత్సవం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ. విద్యార్థులు చెడు అలవాట్లకు అలవాటు కాకుండా మంచిగా చదువుకోని, తల్లిదండ్రులకు, గురువు లకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి జ్ఞాపికలను అంద జేశారు. ఈ పోటీ ప్రపంచంలో మంచిగా చదువుకున్న వారికి మంచి భవిష్యత్తు ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సువర్ణ, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలత నాగలిగిద్ద ఎస్ఐ సాయిలు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం. ఒక్కరు మృతి..



నారాయణఖేడ్:

రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన నారాయణఖేడ్ మండలం ర్యాలమడుగు శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉంది. సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ మండలం ర్యాల మడుగు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కామారెడ్డి జిల్లాకు చెందిన బొలెరో వాహనం లారీని ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం లో బొలెరో వాహనం డ్రైవర్ వాజిద్ తీవ్రంగా గాయపడగా, అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృత దేహాన్ని నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## నేడు కేసులలో పట్టుబడిన వాహనాలకు వేలంపాట..

నారాయణఖేడ్:



నారాయణఖేడ్ ప్రాంతంలో పలు కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు వేలంపాట వేయనున్నట్లు నారాయణ ఖేడ్ ఎక్సైజ్ సీఐ రఘునాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఎక్సైజ్ కేసులలో సీజ్ చేసిన బజాజ్ ప్లాటిన, బజాజ్ పల్సర్ వాహనాలకు డిప్యూటీ కమిషనర్, ప్రోహిబిషన్, ఎక్సైజ్ మెదక్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 20న ఉదయం 10 11 గంటలకు నారాయణఖేడ్లోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద వేలంపాట వేనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనాలని అన్నారు. వివరాల కోసం నారాయణఖేడ్ ప్రోహిబీషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్8712658915 నంబర్కు సంప్రదించగలరన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పాడ్స్ పెన్నులు కవర్స్ పంపిణీ


**– శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు**



కౌడి పల్లి ప్రజా జ్యోతి మార్చి19

కౌడిపల్లి మండల పరిధిలోనే ముట్రాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, హాల్ టికెట్ కవర్స్ రాజి పేట్ శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో జరిగే పలు కార్యక్రమంలో స్వచ్ఛందంగా శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ ముందుండి కార్యక్రమాలకు నిర్వహిస్తామని పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి 10/10 సాధించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫయిమ్ వివేకానంద యూత్ అధ్యక్షులు గాండ్ల కృష్ణ ముదిరాజ్ ఉపాధ్యక్షులు కాశమ్మ వెంకట్ గౌడ్ ప్రధాన కార్యదర్శి జక్కపల్లి భాషయ్య సభ్యులు మన్నే లక్ష్మినరసయ్య రంగా గౌడ్ యాద గౌడ్ ఎండి మునిరుద్దీన్ నాగరాజు ప్రభాకర్ గుండు వీరేశం గుప్త సత్యనారాయణ ఎండి బాబు కాశమ్మ వెంకట్ గౌడ్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం




మెదక్,రామాయంపేట ( ప్రజాజ్యోతి)

అక్కన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పద్మజా నేతృత్వంలో పీడీ రవీందర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ బృందం సుదర్శన్, ప్రవీణ్, శ్రీనివాస్, మరియు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పట్టపగలే పరిశ్రమలకు అక్రమ మట్టి రవాణా...

**– నిద్ర మత్తులో రెవెన్యూ అధికారులు మైనింగ్ సంబంధిత అధికారులు**

**– ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ బత్యాలకు ఆశపడుతున్న సంబంధిత అధికారులు**

**– పట్టపగలే అక్రమ మట్టి రవాణా చూసినవారు విద్దూర పోతున్న ప్రజలు**



మనోహరాబాద్, మార్చ్ 19 ( ప్రజా జ్యోతి )

మెదక్ జిల్లాలో పట్టపగలే అక్రమ మట్టి రవాణా జరుగుతుంటే పలు పరిశ్రమలకు రెవెన్యూ మైనింగ్ అధికారులకు నిద్రమత్తు వేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో రోజు మూడు పూలు ఆరు కాయలుగా పట్టపగలే అక్రమ మట్టి రవాణా జరుగుతుంటే స్థానిక రెవెన్యూ అధికారులు ఏ మాకేం అవసరం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అబ్బ జీతం కంటే బత్తిమే బాగుందన్న విధంగా కళ్ళు మూసుకొని పట్టా పగలే అక్రమ మట్టి రవాణా పరిశ్రమలకు రవాణా చేస్తున్నారు. నిత్యం తిరిగే రహదారిలో ఇటు రెవెన్యూ అధికారులకు అటు మైనింగ్ అధికారులకు కళ్ళు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పలు గ్రామాల్లో ప్రజలు సందేశాలతో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఉన్నారా లేక పట్టపగలే ఉన్న కుర్చులో నిద్రపోతున్నారా అనే విషయం పలువురులో చర్చనీయాంశంగా మారింది. పట్టపగలే అక్రమ మట్టి రావా నన్ను చూసినవారు విద్దూర పోతున్నారు. ఈ అక్రమ పట్టపగలు మట్టి దందా ద్వారా జీతాల కంటే బత్యాలే ఎక్కువగా వస్తున్నాయి హమ్మయ్య అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అని పలు విమర్శలు గుప్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సార్ పాలన గాడి తప్పుతుందని పలువురు వాపోతున్నారు. అనుమతి తీసుకొని మట్టి రవాణా చేస్తున్నాం అనుకుంటే పరిశ్రమలకు పర్మిషన్ ఇయ్యకుండా ఏడి లేకపోవడం మరో సూచన యం మట్టి మాఫియా దందా దారులకు పట్టబగలు ఆడింది ఆటగా పాడింది పాటగా మారుతున్న స్థానిక రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించలేని పరిస్థితి కలెక్టర్కు ఏర్పడింది. జిల్లా కలెక్టర్ కి సమాధానం చెప్పే పరిస్థితుల్లో మనోహరాబాద్ రెవెన్యూ అధికారులు మారారు.

# తాత్కాలిక భవనంలో మొదలైన వైద్య సేవలు

**– మంత్రి దామోదర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు**



అందోలు, మార్చ్19 (ప్రజా జ్యోతి):

మండలంలోని నేరేడుగుంట గ్రామంలో తాత్కాలిక భవనంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ సేవలు బుధవారం జిల్లా వైద్యాధికారి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి దామోదరకు కృతజ్ఞతలు తెలిపారు. నేరేడు గుంటలో పీఎస్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల గ్రామాలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. రిబ్బన్ కట్ చేసి, వైద్య సేవలు ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి పిహెచ్ సి ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల స్థలం, నిధులు వంటి అంశాల గురించి ప్రస్తావించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాదాపు 40 వేల జనాభాకు ఈ పీహెచ్ సీ సెంటర్ ద్వారా వైద్య సేవలు అందుతాయని తెలిపారు. నేరేడు గుంట పి హెచ్ సి ఏర్పాటుకు ముందు తాలిల్మ పిహెచ్సి పరిధిలో 80,000 మందికి సేవలు అందేవని అది పని భారంతో కూడిన పరిస్థితి అని, ఆ పరిస్థితి నుండి మంత్రి దామోదర కృషితో మరో పిహెచ్సి ఏర్పాటు చేయడం ద్వారా మండలంలో మెరుగైన వైద్య సేవలు అందుతాయని, వీలైనంత త్వరగా పూర్తిస్థాయిలో నూతన భవనం కొత్త స్టాఫ్ ను సర్దుబాటు చేసుకుని ఉత్తమ సేవలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు సిసి రోడ్లు ప్రారంభించిన

**– బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి**



రాయపోల్ మార్చి 19 ప్రజాజ్యోతి

రాయపోల్ మండలంలోని వివిధ గ్రామాలలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామానికి 10 లక్షల చొప్పున సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు చేశారని రాయపోల్ మండలం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు రాయపోల్ మండలంలోని పెద్ద ఆరేపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు ను మండల పార్టీ అధ్యక్షుడు తో పాటు బిజెపి మండల నాయకులు కార్యకర్తలు కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డును ప్రారంభించారు అదేవిధంగా కొత్తపల్లి వడ్డేపల్లి గ్రామాల్లో సిసి రోడ్లను శంకుస్థాపన చేసి మంకిడి స్వామి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 60 లక్షల రూపాయల సిసి రోడ్ల పనులు మంజూరు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేయించారని వారు అన్నారు భాగంగా పెద్ద ఆరేపల్లి వడ్డేపల్లి కొత్తపల్లి గ్రామాలకు ప్రతి గ్రామానికి రూ.10లక్షలు మంజూరయ్యాయని దాంట్లో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు బుధవారం శంకుస్థాపన చేశారు మాధవనేని రఘునందన్ రావు మండలంలోని గ్రామాలలో ప్రతి గల్లీకి సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేస్తారని మంకిడి స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్ రాజా గౌడ్ కృష్ణ స్వామి రాజులు పాల్గొన్నారు .

# క్రిష్టా రైల్వే స్టేషన్ లో రైళ్లను నిలపాలంటూ గ్రామస్తులు నిరసన





మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 19 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని క్రిష్టా రైల్వే స్టేషన్లో కరోనా సమయంలో నిలుపుదలను రద్దు చేసిన పలు రైళ్ళను యదా విధిగా క్రిష్టా రైల్వే స్టేషన్లో ఆపాలని డిమాండు చేస్తూ క్రిష్టా గ్రామ ప్రజలు నల్ల బ్యాడ్జీలతో క్రిష్టా మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్ మాట్లాడుతూ క్రిష్టా రైల్వే స్టేషన్లో ఏవైనా ఆగుతున్నటువంటి రైళ్లలో ఈ ప్రాంత వాసులు ప్రయాణించేందుకు టికెట్లు ఇవ్వడం లేదని, ఒకవేళ రైల్లో ఎక్కి కూర్చుంటే 500 రూపాయలు జరిమానా విధిస్తున్నారని కాబట్టి గతంలో కరోనాకు ముందు క్రిష్టా రైల్వే స్టేషన్లో నిలిచే రైళ్లను నిలుపుతే క్రిష్ట,మక్తల్, మాగనూర్, మరికల్ ప్రాంతాల ప్రజలకు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు అనుకూలంగా ఉంటుందని ఇన్స్పెక్షన్‌కు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు వివరించి తప్పకుండా కృష్ణ రైల్వే స్టేషన్ లో ప్రజలకు అనుకూలంగా రైళ్లను నిలుపుదల చేయాలని కోరుతూ క్రిష్టా గ్రామస్తులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. నిరసన కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప,సర్పంచ్ రాధా మహాదేవ్,డీకే కిష్టప్ప,మాజీ ఉపసర్పంచ్‌లు బర్మాన్పల్లి సురేష్, బి శంకరప్ప, బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు బి శంకర్,కాంగ్రెస్ నాయకులు సోలాపూర్ నాగేంద్ర, నర్సిరెడ్డి గౌడ్, శక్తి సింగ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేక శిక్షణ:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**– ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాలను పంపిణీ చేసిన కలెక్టర్**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి19:

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలిమ్ కో) సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఏర్పాటు చేసిన ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..భవిత సెంటర్లలో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు ఉపయోగించుకొని వారికి జీవన నైపుణ్యాలు నేర్పించాలని అన్నారు.భవిత సెంటర్లలో వారానికి ఒకసారి ఫిజియో థెరపీ సేవలు అందిస్తారని దీనిని దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించు కోవాలని తెలిపారు.దివ్యాంగ విద్యార్థులు ఏ విషయంలో కూడా తక్కువ కాదని వారికి ప్రత్యేకమైనటువంటి నైపుణ్యాలు పుట్టుక తోనే వస్తాయని వారిలో గల సృజనాత్మకతను నైపుణ్యాలను గుర్తించి వెలికి తీస్తే వారు చాలా ప్రతిభావంతులుగా మారుతారని కలెక్టర్ చెప్పారు. అంగ వైకల్యం కలిగిన ఎంతోమంది వారి యొక్క వైకల్యాన్ని జయించి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఓపికతో సహనముతో పెంచి పెద్ద చేయాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వారికి వచ్చేటటు వంటి ప్రోత్సాహకాలను విద్యార్థులకు అందేలా తగు చర్యలు తీసుకొని వారిని సరిగ్గా పోషిం చాలని సూచించారు. గత ఆగస్టు 24న నిర్వహించిన అసెస్మెంట్ క్యాంపులో నుండి 85 మంది విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలకు కొలతలు తీసుకుని ఎన్నో లక్షల విలువైన ఉపకరణాలను బుధవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని సీఎంఓ రాజేందర్ తెలిపారు. కాలిపర్స్, వినికిడి యంత్రములు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, సిపి చైర్స్, ఎంఆర్ కిట్స్ మరియు రొలేటర్స్ దివ్యాంగులకు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ. భవితా సెంటర్లలో చదివే విద్యార్థులకు ఎన్టైటిల్మెంట్స్ స్టైఫండ్ ఎస్కార్ట్ అలవెన్సు రీడర్ అలవెన్స్ ఇస్తున్నామని, భవిత సెంటర్లలో ఫిజియో థెరపీ క్యాంపు స్పీచ్ థెరపీ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సేవలను ఉపయోగించుకొని విద్యార్థులకు భవిష్యత్తులో వారి జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు కృషి చేయాలన్నారు.ప్రత్యేక అవస రాలు గల విద్యార్థులకు ప్రతి సంవత్సరం సమగ్ర శిక్ష మరియు అలింకో ఆధ్వర్యంలో అసెస్మెంట్ క్యాంపు నిర్వహించి విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైనటువంటి ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భం గా వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ పంపిణీ చేసిన ఉపకరణాలను సరిగ్గా వినియోగించుకొని విద్యార్థులకు గల వైకల్యాలను జయించి వారి లోపల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి వారి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, విద్యా శాఖ అధికారి నాగార్జునరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, అలీంకో సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు





అడ్డాకుల. మార్చి 19 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల, పొన్నకల్ గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అడ్డాకుల పాఠశాలలో హర్యానా సాంస్కృతి భాషలో చేసిన నృత్యం పలువురిని ఆకట్టుకుంది. పదవ తరగతి విద్యార్థులు ప్రతి ఒక్కరు మంచి ర్యాంకు సాధించాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కురుమూర్తి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయురాలు బి.దీప

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 19 (ప్రజా జ్యోతి):



ఆల్ ఇండియా సివిల్ సర్వీసులో జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి దీప ఎంపికైనట్లు డి ఎస్ ఓ వెంకటేష్ శెట్టి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జనవరి 23 24 తేదీలలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ మహిళా రాష్ట్ర స్థాయి కోకో పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపిక అయ్యారని తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఈనెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొనున్నారు. ఈమె మక్తల్ మండల కేంద్రంలోని (జిపి) ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి దీపను నారాయణ పేట జిల్లా క్రీడల అధికారి డిఎస్ఓ వెంకటేష్ శెట్టి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాగనూరు, మక్తల్ మండలం ఎంఈఓలు ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు 30 ఏళ్ల కల సాకారం:సి.చంద్రప్ప

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి19:



ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.వైద్యారోగ్య శాఖ మంత్రి బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసన సభ ఆమోదించింది .ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమో దం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమో దం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది అని మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప అన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మాట్లాడు తూ స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది అన్నారు.దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు..ఎస్సీ సామాజిక వర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.మద్దూర్ మండల మాదిగల దళిత సంఘ నాయకులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండలంలోని రాళ్లగుడిపల్లి లచ్చన్న నాయక్ తండాకు చెందిన ముగ్గురు వ్యక్తులను బైండోవర్

మోమిన్ పెట్ మార్చి19 (ప్రజా జ్యోతి )



మోమిన్‌పేట మండల పరిధిలోని రాళ్లగుడపల్లి లచ్చన్నయ్య తండాకు చెందిన వ్యక్తులను బుధవారం నాడు బైండోవర్ చేసినట్లు తాసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చేసిన నేరాలకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను తాసిల్దార్ కార్యాలయం లో బైండోవర్ చేసినట్లు తాసిల్దార్ తెలిపారు.

## జడ్చర్లలో ఐజేయు సభ్యత్వాల జోరు



జడ్చర్ల : మార్చి 19 (ప్రజా జ్యోతి)

టి యు డబ్ల్యూ జే (ఐ జేయు ) యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా సభ్యత్వాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో బుధవారం యూనియన్ జిల్లా అడ్హక్ కమిటీ సభ్యులు శేఖర్ గౌడ్, వెంకట్, సతీష్ రెడ్డి, రాచాల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. బి ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో 40మందికి పైగా సభ్యత్వాలు స్వీకరించారు. ఈ సందర్భంగా హడ్ హక్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ టి యు డబ్ల్యు జే యూనియన్ కు దశాబ్దాల చరిత్ర ఉందని , యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యా, వైద్యం హౌసింగ్ సొసైటీ పై ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ నిరంతరంగా శ్రమిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

బషీరాబాద్ మార్చి 19 ప్రజాజ్యోతి



బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహ గౌడ్ అన్నారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీలను మోసం చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాటకు కట్టుబడి నలభై రెండు శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని నేడు చట్టబద్ధంగా బీసీ బిల్లును ఆమోదింపజేసి కేంద్రానికి పంపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ శాసనసభ్యులు బుయ్యాన్ని మనోహర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి బడుగు బలహీన వర్గాల ప్రజలంతా రుణపడి ఉంటారని ఎస్సీ ఎస్టీ బీసీలు ఎన్నో ఏళ్ల కలను నెరవేర్చిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని అన్నారు.

## ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన తహసిల్దార్ వెంకటేష్



బషీరాబాద్ మార్చి 19 ప్రజాజ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు తాసిల్దార్ వెంకటేష్ ప్రాథమిక ఉన్నత పాఠశాల అంగన్వాడి కేంద్రాల్లో వెళ్లి సందర్శించడం జరిగింది, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారంగా వండి పెట్టాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో నూనె పప్పు బియ్యాన్ని పరిశీలించి చిన్న పిల్లలకు పౌష్టికారని మంచిగా అందించాలని సూచించారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 47 మొబైల్ ఫోన్లు రికవారి, బాధితులకు అందజేత

**- జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్**

**- మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి.**

**- మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి19:

మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నందు గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 47 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి తిరిగి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన టెక్నాలజీ ఆధారంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 47 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది వాటి విలువ సుమారు 07 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లను బాధితులకు ఈరోజు అప్పగించడం జరిగింది. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు తెలిపారు. ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్ల ను కొనరాదు అని ఎస్పి గారు విజ్ఞప్తి



చేశారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సిఈఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మొత్తం 47 ఫోన్ లను నూతన టెక్నాలజీ సాయంతో ఐటి కోర్ పోలీసులు ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగింది అందుకు ఐటి కోర్ కానిస్టేబుల్ రమేష్ ను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్,రాజేందర్ రెడ్డి, రామ్‌లాల్, సైదులు,ఎస్ఐలు, పోలీసుసిబ్బంది,మొబైల్ తీసుకున్న వారు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి:జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**- ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది బాధ్యతగా పని చేయాలి: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి19:

నారాయణపేట జిల్లా పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజల భద్రతపై భరోసా కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ లో కేసులు లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా




పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు ఏ ఎసైలు, హెడ్ కానిస్టేబుల్ లకు గూడ ఇన్వెస్టిగేషన్ చేసేలా కేసులు అప్పగించాలని తెలిపారు. పోలీసు అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ నూతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలిం గ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికల పై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబు దారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పిడి ఎస్ రైస్ రవాణా,లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ లింగయ్య, సిఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు,రాజు, విజయ్, రమేష్, రాము, భాగ్యలక్ష్మి రెడ్డి,నవీద్, కృష్ణం రాజు, సునిత, తది తరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం అభినందనీయం

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి**
**- మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన**
**- మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు**

**బషీరాబాద్ మార్చి 19 ప్రజా జ్యోతి**

ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో బిల్లు అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బుధవారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలకృష్ణ ,నర్సింలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణ, నర్సింలు, అంజిలప్ప, మల్లికార్జున్, వెంకటప్ప రాము నాయక్ పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల కష్టపడ్డ మందకృష్ణ మాదిగ



గారి కల నెరవేరిందని అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదరం రాజనర్సింహ, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా వర్గీకరణ చేస్తామని చెప్పారు చేసి చూపించారు ఆ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన మండలాధ్యక్షుడు

**కొడంగల్ మార్చ్ 19 ప్రజా జ్యోతి న్యూస్ :**

పాత కొడంగల్ గ్రామం నుండి ఎక్క చేరు తండా వరకు బీటీ రోడ్డు వేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనముల తిరుపతిరెడ్డి సహకారంతో బిటిరోడు మంజు కావడంతో బుధవారం బీటి రోడ్డు పనులకు కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా బీటీ రోడ్డు భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, పర్సాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , పాత కొడంగల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గొల్ల బుగ్గప్ప పర్సాపూర్ మాజీ ఎంపిటిసి పాండు నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కొడంగల్ మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ తార్యానాయక్ , సుభాష్ నాయక్ , పర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాములు, సూరి మాజీ సర్పంచ్ పాత కొడంగల్ గొల్ల రాములు శివశంకర్ కృష్ణయ్య కొనంగి శంకరయ్య గొల్ల మోహన్ రమేష్ జిడి మల్లేష్ గేమియా నాయక్



శేటీ నాయక్ మామిళ్ళ కృష్ణయ్య , డాక్టర్ శంకరయ్య, పంచాయతీ రాజ్ ఏ రవి కిరణ్ మరియు పాత కొడంగల్ పాత కొడంగల్ తాండ ఎక్క చెరువు తండా పర్సాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వెంచర్లకు సిసి రోడ్ల నిర్మాణం ప్రభుత్వ ధనంతో ఫామ్ హౌస్‌లకు రోడ్లు

**-రూ 60 లక్షల నిధులు పక్కదారి పట్టిన వైనం!**

**తాండూర్ మార్చి 19 ప్రజా జ్యోతి:**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులో ప్రభుత్వ అనుమతి ( డిటిసిపి )లే అవుట్ లేని వెంచర్లలో దర్జాగా సిసి రోడ్ల నిర్మాణం పనులు సాగుతున్నాయి. యాలాల మండలం కోకట్ గ్రామపంచాయతీ పరిధి లోకి వచ్చే ఈ ప్రాంతంలో ఎన్ ఆర్ఈజీఎస్ ద్వారా విడుదలైన రూ 60 లక్షల రూపాయలతో ఈ పనులు జరుగడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఓవైపు గ్రామములోని వార్డులలో సిసి రోడ్డు పనులు చేయలేదనే విమర్శలు ఉన్నప్పటికీ రాజకీయ ప్రోద్బలంతో తాండూరు పట్టణానికి అనుకొని ఉన్న ప్రైవేటు వెంచర్లలో సిసి రోడ్డు పనులు జరుగుతున్నాయ అనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణ శివారులోని బంటు వేణు పొలం నుండి రుస్తుం ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి రూ 15 లక్షల నిధులు మంజూరు కాగా, రెండవ ఫేస్ గా రుస్తుం ఇంటి నుండి పాష్యం రవి ఇంటి వరకు ఫేస్ టు కింద మరో రూ 15 లక్షల నిధులు విడుదల చేశారు. అలాగే మరల రుస్తుం ఇంటి నుంచి పేస్ టు కింద పాష్యం రవి ఇంటి వరకు (పేస్ 2 ) రూ 15 లక్షల నిధులు సిసి రోడ్డు నిర్మాణం



పనులకు నిధులు విడుదలయ్యాయి. మరో బిట్టు పేరుతో రుస్తుమ్ ఇంటి నుండి(పేస్ 2) కింద నరేష్ ఇంటి వరకు రూ 15 లక్షలు విడుదల చేశారు. ఒకో పేరును రెండుసార్లు చూయిస్తూ మొత్తం రూ 60 లక్షల నిధులు విడుదల చేశారు. ఈ పనులన్నీ కూడా ప్రైవేటు వెంచర్ వైపు దారులు మలిస్తున్నాయ అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా గ్రామాలలో నిర్మించాల్సిన సిసి రోడ్లు ప్రైవేటు వెంచర్ల వద్ద నివాస ప్రాంతాలు లేని ప్రదేశంలో నిర్మించడం ఏంటి అంటూ ప్రశ్నిస్తున్నారు ప్రజలు.రాజకీయ ప్రోత్బలము ఉంటే ఎక్కడైనా సిసి రోడ్లు నిర్మించుకోవచ్చునే విధంగా కనిపిస్తుంది ఈ వ్యవహారం.

# అంత్యక్రియల కోసం ఐదు వేల ఆర్థిక సాయం



**తాండూర్ మార్చి 19 ప్రజాజ్యోతి:**

తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బండ్గర్ మంగమ్మ అనే మహిళా అనారోగ్యంతో మృతిచెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతురాలు అంత్యక్రియల కోసం తనవంతుగా రూ 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన వారిని ఆదుకోవడంలో తనకు తోచిన ఆర్థిక సహాయాన్ని చేస్తున్నానని చెప్పారు. మరింత మంది ముందుకు వచ్చి దుఃఖంలో ఉన్న కుటుంబాలను ఓ దార్చి ఆర్థిక సహాయం చేసి ఆదర్శంగా నిలవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు పటేల్ మహేందర్ రెడ్డి, జెట్టూర్ అంజిలప్ప, కాశప్ప, యువ నాయకుడు ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు రఘు గౌడ్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత చారిత్రాత్మకమైన రోజు

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపిన యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్**

**బషీరాబాద్ మార్చి 19 ప్రజాజ్యోతి**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించేందుకు సాహసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సామాజిక వర్గం ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రం కూడా చేయలేని సాహసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించి విద్యా ఉద్యోగ రాజకీయాలలో సైతం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన చరిత్ర కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు దేశ చరిత్రలోనే ఎవరు చేయలేని విధంగా బీసీ కులగనన చేసి ఆదర్శవంతంగా నిలిచినన్నారు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు

## చరిత్రాత్మక ఎస్సీ వర్గీకరణ బిల్లు

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు**
**-వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప**

**బషీరాబాద్ మార్చి 19 ప్రజాజ్యోతి న్యూస్**



చరిత్రాత్మక ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి రాజ నర్సింహ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు అని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప అన్నారు. ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ గురించి కష్టపడ్డ మందకృష్ణ మాదిగ కల నెరవేరిందని అన్నారు. అసెంబ్లీలో ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి 59 కులాలకు రాజకీయంలో విద్యా ఉద్యోగుల్లో మంచి అవకాశాలు పొందుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ దశాబ్దాలుగా కొనసాగుతున్న పోరాటానికి గొప్ప విజయమని, ఈ బిల్లుకు అన్ని పార్టీలు సహకరించినందుకు హర్షణీయమని అన్నారు.

## లారీ బొలెరో వాహనం డి. రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి



**కల్హేర్. 19. మార్చ్ ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. కల్హేర్ నుంచి నారాయణఖేడ్ వెళ్తుండగా లారీ, టాటా ఏసీ వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. టాటా ఏసీ వాహనం డ్రైవర్ హమీద్ అక్కడికక్కడే మృతి చెందాడు. కల్హేర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## డీఎస్పీ రాజాధికార జెఎసి మాభూమి రథయాత్ర విజయవంతం చేద్దాం

**– ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్**




**వికారాబాద్ ప్రతినిధి, మార్చ్ 19(ప్రజా జ్యోతి):**

ధర్మ సమాజ్ పార్టీ బీసీ ఎస్టీ ఎస్సీ రాజ్యాధికార జేఏసీ ఆధ్వర్యంలో డా. విశారదన్ మహారాజ్ 1లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర విజయవంతం చేద్దాం. ధర్మసమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ బీసీ ఎస్టీ, ఎస్సీల రాజ్యాధికార సాధన కోసం “1 లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర”. తెలంగాణ గడ్డ మీద కోట్ల మంది బి సి ఎస్ సి ఎస్ టి ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై యుద్ధానికి “మా భూమి రథయాత్ర”.ను విజయవంతం చేద్దాం అన్నారు. రథయాత్ర ను జిల్లా ప్రజలు, అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు, వివిధ పార్టీలలో పని చేస్తున్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు, అంబేద్కర్ వాదులు, అంబేద్కర్ సంఘాలు, వివిధ కుల సంఘాలు భాగస్వామ్యం అయి విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు “మా భూమి రథయాత్ర”ను విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, కో కన్వీనర్లు వెంకటేష్, మల్లికార్జున్, శ్రీనివాస్ వివిధ మండల కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్గేష్ పూర్ లో సిసి రోడ్డు పనులు

**–ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి**



**తాండూర్ మార్చి 19 ప్రజా జ్యోతి :**

తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులు వేగవంత సాగుతున్నాయి. తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డిల సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకరం చుట్టామని చెప్పారు. చెన్గేష్ పూర్ గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డులో రూ 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను కూడ తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కొనసాగిస్తున్నారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు గూడెపు శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కురువ మల్లయ్య, బంటు గోవిందు,రాజు గౌడ్,ప్రవీణ్ గౌడ్,ఎరుకలి రాములు, కిష్టప్ప, గ్రామస్తులు,యువకులు, పెద్దలు,ఉన్నారు.

## ఎన్నో సంవత్సరాల పోరాటంతో సాకారం కానున్న లక్ష్మీదేవి పల్లి సాగునీటి ప్రాజెక్టు

**–ఎమ్మెల్యే డాక్టర్ టీ రామ్మోహన్ రెడ్డి**



**పరిగి, మార్చి 19 (ప్రజాజ్యోతి):**

పరిగి వికారాబాద్ తాండూర్ చేవెళ్ల నియోజకవర్గాలకు తాగునీరు సాగునీరు అందించాలని గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని పరిగి ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. అప్పుడు ఆనాటి ప్రభుత్వం నాపై ఎన్నో కేసులు పెట్టిన, ఇప్పటికి కూడా కోర్టు కేసులు ఎదుర్కోవడం జరుగుతుందని, ఇలాంటి సందర్భంలో నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బట్టి విక్రమార్క ని ఉత్తంకుమార్ రెడ్డి ని ఈ ప్రాజెక్టు యొక్క లక్ష్మీదేవి పల్లి ప్రాంతంలో వారితో పలు సందర్భాల లో పలు మీటింగ్లను కూడా పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈరోజు నాకు చాలా సంతోషంగా ఉందిని ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కలిసి బడ్జెట్లో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఏర్పాటుచేసి ఈ ప్రాజెక్టు పనులను సత్వరమే ప్రారంభిస్తామని నేడు బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో తెలపడం జరిగిందని.. తొందరలోనే ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయని.. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా రైతాంగానికి ప్రజానీకానికి పరిగి ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒటరుగా నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలి

**–జిల్లా అధనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 19 (ప్రజా జ్యోతి):**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్లుగా నమోదు, మార్పులు చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్ల నియామకం, ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల ఖర్చుల సమర్పన తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతలో ఓటు ప్రాముఖ్యతను కలిగి ఉండేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మీసేవ, ఆన్ లైన్ , హెల్ప్ లైన్, మొబైల్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఫారం 7 ద్వారా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అదేవిధంగా ఫారం 8 ద్వారా ఓటరు బదిలీ, పోలింగ్ కేంద్రం బదిలీ, కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకోవడం, ఓటరు ఐడీలో మార్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. బూతు స్థాయి ఏజెంట్ల నియామకం వారం రోజుల్లోగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ సూచించారు. జాబితాలను పోలింగ్ కేంద్రం వారిగా బిఎల్ఏ ల మొబైల్ నంబర్ తో సహా తహసిల్దార్లకు లేదా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి జిల్లా పార్టీల అధ్యక్షుల సంతకాలతో సమర్పించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, డిప్యూటీ తహసిల్దార్ ఉష్యా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండలంలోని ప్రతి గ్రామంలో రోడ్డు సౌకర్యం ఉండేందుకుగాను అధిక నిధులు

**– మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి.**



**మోమిన్ పేట్ మార్చి 19 (ప్రజా జ్యోతి )**

మోమిన్‌పేట మండలం పరిధిలోని ప్రతి గ్రామంలో రోడ్డు సౌకర్యం ఉండేందుకుగాను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మండలానికి అత్యధిక నిధులు మంజూరు చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో 30 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ వర్క్ 10 లక్షల సబ్ ప్లాన్ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా గ్రామ గ్రామాన రోడ్డు వేయడానికి అత్యధిక నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు . అలాగే మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు సిఎంఆర్ ఎఫ్ చెక్కులను అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారికి ఆదుకోవడానికి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రైవేట్ ఆస్పత్రిలో వెలకు వేలు ఖర్చు అవుతుందని నిరుపేదలు అప్పుల పాలు కాకూడదని వారికి సహాయంగా ముఖ్య మంత్రి సహాయనిది కింద చెక్కులను ప్రభుత్వం అందజే స్తుంది అని అన్నారు ప్రతి బాధితునికి చెక్కులను పంపిణీ చేయడం నిజంగా మా అదృష్టం అన్నారు. రాజకీయాల కతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసి తమ తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన నాయకులకు కార్య కర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్ గౌడ్ జిల్లా కార్యదర్శులు మానే య్య వెంకటయ్య సీనియర్ నాయకులు సురేందర్ చంద్రయ్య. గిరి సింగ్ గ్రామ పార్ట్ అధ్యక్షుడు రమేష్ పటేల్ శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీడైరెక్టర్ బంటు వెంకటేశం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ వెల్చాల్ సీనియర్ నాయకుడు విజయ్ కుమార్ బాల్ రెడ్డి జనార్దన్ రెడ్డి జంగన్న సత్యనారాయణ గౌడ్ చిన్న గొల్ల శ్రీనివాస్ జనార్ధన్ చిన్న గొల్ల రమేష్ కంతల కాజా సాబ్ గ్రామవాసులు లబ్ధిదారులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవనదించాలి

**– జిన్గూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

**తాండూర్ మార్చి 19 ప్రజా జ్యోతి :**

తాండూర్ మండలం జిన్గూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ బుధవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో పారిశుద్ధపు వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అనే దానిపై ఆరా తీశారు .ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, లాబరేటరీ గది , మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషెంట్, తదితర రిజిస్టర్ల ను పరిశీలించారు. ఆసుపత్రి భవనం మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలనీ సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలన్నారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలు, అందిస్తున్న వైద్య సేవలు,ఆసుపత్రిలో రోగులకు అవసరమైన



మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం తాండూర్ పట్టణంలోని బి సి బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహం భవనంలో అసంపూర్తిగా ఉన్న మరమ్మత్తు పనులు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా ఈనెల 21 నుండి జరుగనున్న పదవ తరగతి పరీక్షల పై పలు సూచనలు చేశారు. ఆకస్మిక పర్యటనలో హాస్టల్ వార్డెన్ శ్రీశైలం, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పరివేద గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కోహెడ, మార్చి 19(ప్రజా జ్యోతి):**

కోహేడ మండలం పరివేద గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ సభ్యుల వివరాలు: అధ్యక్షుడు కాత శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు అందే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అందె శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు రడపు కొమురయ్య గౌరవ సలహాదారు కాత మల్లయ్య, కోశాధికారి రడపు రాజు, కార్యదర్శులు అందే శంకర్, అందే శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు 9 మంది ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం నూతన అధ్యక్షుడు కాత శ్రీకాంత్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే విధంగా, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని తాను నిరంతరం శ్రమిస్తానని,



కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలకు నిధులు కేటాయించలేదు పేద ప్రజల కష్టాలను తీర్చేలా లేని బడ్జెట్‌ను పెట్టారు

**– మహిళలకు, వృద్ధులకు ఇచ్చిన హామీలపైన ప్రస్తావన లేదు**

**– ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్, చెప్పుకునేది కాంగ్రెస్**

**– కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం**

**– భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

**శేరిలింగంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.బడ్జెట్ పేద ప్రజల కష్టాలను తీర్చేదిగా లేదన్నారు. కేవలం ఢిల్లీకి మూటలు పంపేలా ఉందని మండిపడ్డారు. ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పోతుం దన్నారు. పరిపాలన చేతకాని ప్రభుత్వమని విమర్శించారు. రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ బడ్జెట్ లో ఆరు గ్యారం టీలు గోవిందా అని, హామీలకు పాతర వేశారని చెప్పారు. మహిళలు, వృద్ధులకు ఇచ్చిన హామీల పైన బడ్జెట్ లో ప్రస్తావించ లేకపోవడం తీవ్ర అన్యాయం అన్నారు. తుల బంగారంకు దిక్కు, దివానా లేదన్నారు. స్కూటీలు ఇస్తామని చెప్పారని,బడ్జెట్లో కేటాయిం చకుండా ఎలా ఇస్తారని నిలదీశారు. చేనేత కార్మికులకు 300 కోట్లు కేటాయిస్తూ అన్యాయం చేశారని చెప్పారు.ఆటో కార్మికులను ఆదుకుం టామని ప్రకటనలు చేసిన సర్కార్, బడ్జెట్‌లో దాని గురించి ప్రస్తావనే లేదన్నారు. యాదవులకు ఇచ్చిన హామీలకు నిధులను కేటాయిం చకపోవడం కరెక్ట్ కాదన్నారు. దళితులను మరోసారి దగా చేశారని మండిపడ్డారు. నిరు ద్యోగులకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. నిరు ద్యోగ భృతి గురించి ఒక్క మాట లేదని చెప్పారు. ఉద్యోగాలు ఇచ్చింది కెసిఆర్ అయితే కేవలం అపాయింట్ లెటర్లు ఇచ్చింది కాంగ్రెస్ అని, కానీ తామే ఇచ్చినట్లుగా గొప్పలు చెప్పుకుం టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా భరోసా గురించి ప్రస్తావించలేదని మండిపడ్డారు. గురుకుల పాఠశాలలో పిల్లలు చనిపోతే పట్టించుకో లేదని, అలాంటి




ప్రభుత్వం రాష్ట్రంలో ఉండటం దురదృష్టకరమని చెప్పారు. ట్రిలియన్ డాలర్ లో ఎన్ని సున్నాలు ఉంటాయో తెలియని నేతలు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని, వారి పాలనలో ట్రిలియన్ డాలర్లకు తీసుకువెళ్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల కష్టాలను తీర్చేది కాదని అన్నారు. కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం సాగిందని, ప్రజల సమస్యల ను తీర్చడంతో పాటు సరైన సంక్షేమాన్ని అందించారని రవీందర్ యాదవ్ కొనియాడారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు పట్టించుకోని రెవెన్యూ జిహెచ్ఎంసి అదికారులు



**శేరిలింగంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి):**

హఫీస్ పెట్ డివిజన్ పరిధిలోని మదినగూడ నడిబొడ్డున అమ్మవారి గుడి పక్కన గతంలో ఇది ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు బోర్డు కూడా పెట్టినారు ఇట్టి ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు భవనములు నిర్మించి అమ్మడానికి నిర్మాణం చేపట్టినారు గతంలో ఇట్టి భూమి ప్రభుత్వ భూమి అని ఎలా ఉంది ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులు చేతికి ఎలా వెళ్ళింది దీని వెనుక మత్లబ్ ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇట్టి విషయాన్ని రెవెన్యూ అధికారులు వెంటనే పరిశీలించి చర్య తీసుకుని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణం చేస్తున్న వారి పైన చర్యలు తీసుకోగలరని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తున్న మీ మిద్దెల మల్లారెడ్డి గతంలో ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేసినటువంటి ఫోటో కూడా ప్రచురిస్తున్నాను. ఇప్పుడు నిర్మాణం చేస్తున్నటువంటి బిల్డింగ్ ఫోటో కూడా ప్రచురిస్తున్నాను ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు జిహెచ్ ఎంసి అధికారులు పరిశీలించి అట్టి బిల్డింగ్ పై చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రూ.5.50 లక్షల ఆల్ఫ్రాజోలం, డైజోఫాం పట్టివేత..

**–ఇద్దరు వ్యక్తుల అరెస్టు ..మూడు సెల్ ఫోన్లు స్వాధీనం**



**సంగారెడ్డి , మార్చ్ 19, ప్రజా జ్యోతి న్యూస్ :-**

మహారాష్ట్ర సోలాపూర్ ప్రాంతాల నుంచి ఇద్దరు వ్యక్తులు నిషేదిత మత్తు పదార్థాలను తీసుక వస్తున్నారనే సమాచారం మేరకు బుధవారం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించి రూ. 5.50 లక్షల విలువ చేసే ఆల్ఫ్రాజోలం, డైజోఫామ్ ను పట్టుకున్నారు. మెదక్‌కు చెందిన బి.రాజాగౌడ్, సిద్దిపేటకు చెందిన ఎస్.నర్సాగౌడ్ కలిసి మహారాష్ట్ర సోలార్ ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్న 503 గ్రాముల ఆల్ఫ్రాజోలం, 17 గ్రాముల డైజో ఫామ్ ను సంగారెడ్డి దౌవులాబాద్ ఆర్టీసీ బ స్టాండ్ ప్రాంతం నుంచి తీసుక వెలుతుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులతో పాటు వారి వద్ద ఉన్న మూడు సెల్‌పోన్లను కూడ స్వాధీనం చేసుకున్నారు. ఆల్ఫ్రాజోలంను పట్టుకున్న టీమ్‌లో ఏఈఎస్ శ్రీనివాసరావు, సీఐలు పి. వీణారెడ్డి, సిహెచ్. చంద్రాశేఖర్, బి.గాంధి కుమార్,ఎస్సై బి. యాదయ్య, కానిస్టేబుళ్లు అనిల్‌కుమార్, ఖరీం, సతీష్ మోహన్‌లు ఉన్నారు.ఆల్ఫ్రాజోలంను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, మెదక్ డిప్యూటి కమిషనర్ హరికిషన్, మెదక్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

# ప్రతిభతో లక్ష్య సాధన మార్గం సుగమం చేసుకోవాలి

**- జై భీమ్ యూత్ అధ్యక్షులు మరాఠీ వివేక్**

**- జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ**



**యాచారం, మార్చి 19 (ప్రజాజ్యోతి):**

పది పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులెవరు మానసిక ఆందోళనకు గురి కావొద్దని ప్రశాంతత వాతావరణంలో ఏకాగ్రతతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని జై భీమ్ యూత్ ఎడ్యుకేటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు మరాఠీ వివేక్ అన్నారు. నందివనపర్తి జడ్పీ హైస్కూల్లో పది పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు బుధవారం జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధ్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. అనంతరం వివేక్ మాట్లాడారు. విద్యార్థులంతా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తల్లి తండ్రుల, టీచర్ల ఆకాంక్షలకు అనుగుణంగా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదవ తరగతి పరీక్షలు తొలి మెట్టుగా విజయం సాధించాలని విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది అని ప్రతిభ కనబరిచి లక్ష్య సాధనకు మార్గం సుగమం చేసుకోవాలని ఆశించారు.పరీక్షల వేళ విద్యార్థుల ప్రధానంగా స్మార్ట్ ఫోన్ లకు, ఇతర ప్రసార మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. ఏటేటా పరీక్ష సామాగ్రిని పంపిణీ చేస్తున్న అసోసియేషన్ నిర్వాహకులను హెచ్ఎం శాస్త్రి టీచర్లు అభినందించారు. కార్యక్రమంలో టీచర్లు, అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాటసారుల దాహం తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

**- కుర్మిద్ద మాజీ ఉపసర్పంచ్ జోసెఫ్**

**- జోసెఫ్ ను సన్మానించిన పలువురు గ్రామస్తులు**



**యాచారం, మార్చి 19 (ప్రజాజ్యోతి):**

ఎండలు మండుతున్న వేళ రహదారి బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు కురుమిద్దకు చెందిన మాజీ ఉపసర్పంచ్ జోసెఫ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. జోసెఫ్ ఆర్దిక తోడ్పాటుతో గ్రామంలో ప్రధానమైన కూడలిలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని జోసెఫ్ ప్రారంభించారు. ఏటా ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలు ఈ ఏడాది కూడా వేసవి ఎండల దృష్ట్యా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బాటసారుల దప్పికను తీర్చేలా చలివేంద్రం ఉపయుక్తంగా ఉండనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు తన తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. చలివేంద్రాల ద్వారా రోజు శుద్ధమైన నీటిని అందించేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. చలివేంద్రానికి తోడ్పాటు అందించిన జోసెఫ్‌ను పలువురు గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# ఆహార ప్రియులకు బుచ్చిబాబు బిర్యానీ రెస్టారెంట్ గాడి పల్లి పరమేశ్వర్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**




వ్యాపారంలో బాగా రాణించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తెలుగు జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడిపల్లి పరమేశ్వర్ ఆకాంక్షించారు. బుధవారం టీకేఆర్ కమాన్ పక్కన ఏర్పాటుచేసిన బుచ్చి బాబు బిర్యాని రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలుగు జర్నలిస్టుల సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడిపల్లి పరమేశ్వర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ వ్యాపారంలో బాగా రాణించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు.నిర్వహకులు గాడి పల్లి చంద్రమౌళి, ఎల్లా రామిరెడ్డి మాట్లాడుతూ మా యొక్క బుచ్చిబాబు బిర్యానీ రెస్టారెంట్ లో నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలు వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఆహార పదార్థాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కార్పొరేటర్ బాణోతు సుజాత నాయక్ , వంగా మధుసూదన్ రెడ్డి , వ్యాపారవేత్త గండె సురేష్ , రెడ్డి జాగృతి స్టేట్ ప్రెసిడెంట్ పిట్ట శ్రీనివాస్ రెడ్డి ,సర్పంచ్‌లు కలకుంట్ల కిషెన్ రావు, వేణు , కృష్ణ, రెడ్డి సంగం ప్రెసిడెంట్ కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, ఈర్ల శ్రీనివాస్, కూర సంతోష్, కస్తూరి వెంకట్ రెడ్డి డిఫెన్స్ కాలనీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, హన్మంతు రెడ్డి, యాదగిరి రెడ్డి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడిపల్లి పరమేశ్వర్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఈ కుల గణన బీసీలకు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆస్తి వి జగదీశ్వర్ గౌడ్

**- ఈ ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపై ఉంది**

**శేరిలింగంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి):**




పకడ్బందీగా కుల గణన పూర్తి చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది అని జగదీశ్వర్ గౌడ్ అన్నారు.రాహుల్ గాంధీ ఆదేశాలే పాటించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేసిన ఈ నిర్ణయం పట్ల ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నాము.ఎవరు అడగక ముందే తన బాధ్యతగా తీసుకున్న రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కే ఈ రిజర్వేషన్ల క్రెడిట్ అంతా.బీసీ రిజర్వేషనల్లో దేశానికి తెలంగాణ ఆదర్శం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు/ ఎస్సీకి వర్గీకరణ చారిత్రాత్మకమని, సువర్ణాక్షరాలతో లిఖించ దగిన రోజు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలోని కాంగ్రెస్ సర్కారు కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిందని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. రేపటి నుంచి నియోజకవర్గ పరిధిలో ఘనంగా సంబరాలు జరపాలని, ప్రజలందరికీ ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులందరూ తెలియాయచేస్తాం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని,సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని, బుధవారం రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్ట బాధ్యత చేసిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రివర్యులు శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ పిసిసి అధ్యక్షులు శ్రీ.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందనగర్ డివిజన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ అధినాయకులు .రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రిజర్వేషన్ కమిటీ చైర్మన్‌లు, పొన్నం ప్రభాకర్,దామోదర రాజనర్సింహ,మైనారిటీ నాయకులు షబీర్ అలీ,ఫాయిమ్ కురీషి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ గారు,నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, గౌరవ మంత్రులు, నాయకుల కృషి అభినందనీయమని రాష్ట్ర ప్రజల తరఫున వారికి ధన్యవాదాలు తెలిపారు.బీసీ కుల గణన ఒక సాహసోపేత నిర్ణయం అని,త్రికరణ శుద్ధిగా లెక్క తేల్చిన ఘనత మన తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని,వందేళ్లలో జరగనిది తెలంగాణ రాష్ట్రంలో 100 శాతం సరైన లెక్కలు తేల్చారని. రాజకీయ ప్రేరేపితానికి లోనైతే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు,బీసీలు ఓన్ చేసుకోకపోతే ఈ లెక్కలు పట్టాలెక్కవు,కుట్రలను ఛేదించకపోతే బీసీలు శాశ్వతంగా నష్టపోతరూ అని గౌరవ ముఖ్యమంత్రివర్యులు అన్న మాటలను గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి గారికి,మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని, బీసీలు /ఎస్సీల/ మైనారిటీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా లబ్ధి పొందుతారన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్, మహిపల్ యాదవ్, విరేశం గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,నరందేర్ గౌడ్,ఉరిటీ వెంకట్ రావు, మన్నెపల్లి శంబశివరావు,సుదర్శన్,డివిజన్ అధ్యక్షులు అలీ, జహంగీర్, భరత్ గౌడ్,రేణుక,బాప్పక యాదగిరి,మరేళ్ల శ్రీనివాస్, డిసిసి ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్,విజయభాస్కర్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్, పట్వారీ శశిధర్,సౌందర్య రాజన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్, ఓబీసీ నాయకులు హరికిషన్, రామచందర్, కంకారెడ్డి, సాయన్న, వెంకట్ నారాయణ,నర్సింగ్ రావు,దుర్గేష్, రాజా రెడ్డి,నవీన్ రెడ్డి, యాదయ్య గౌడ్,కార్తిక్ గౌడ్,ప్రణయ్ గౌడ్, సత్య రెడ్డి,కృష్ణ గౌడ్, నర్సింహ గౌడ్, హరనాథ్ గౌడ్, పరుశురాములు ,యకయ్య, కుమార్ యాదవ్, యాదగిరి ,మైనారిటీ చైర్మన్ అజీమ్, నాయకులు ఆయాజ్ ఖాన్, హనీఫ్, సయ్యద్ బాబా, గఫర్ ,ముజీబ్, ముక్రం, జావేద్, యూసుఫ్, మౌలానా, నజీర్, సాజిద్, పాషా, అశోక్, రాంబాబు, హరి, శ్రీను, నవీన్, పద్మ, రావు, లక్ష్మణ్, మల్లేష్, కృష్ణ, ప్రసాద్ ముదిరాజ్, మల్లేష్, మహేష్, రాజేష్,మహిళలు కల్పన, ఏకాంత్ గౌడ్, ప్రియదర్శిని, పార్వతి,రాజలక్ష్మి,జయ,శాంత తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ సిటీలో అతిపెద్ద కేఫ్ నీలోఫర్ ప్రారంభం

- ఒకేసారి 700 మంది అతిథులకు ఆతిథ్యం
- ప్రధాన ఆకర్షణగా రెండు టన్నుల 'నీలోఫర్ క్యాటిల్ ఆఫ్ లవ్'
- రెండో అంతస్తులో ప్రత్యేక పార్టీ హాల్
- టీ, స్నాక్స్‌ను ఆస్వాదించేందుకు ఔట్ డోర్ డైనింగ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 19 (ప్రజాజ్యోతి):**

భారతదేశంలో అతిపెద్ద కేఫ్ 'కేఫ్ నీలోఫర్' ను హైటెక్ సిటీలోని రాయదుర్గంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఏబీఆర్ కేఫ్ అండ్ బేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తన కేఫ్ నీలోఫర్ బ్రాండ్‌లో హైదరాబాద్‌లో 9వ అవుట్ లెట్ ఇది. ఈ సందర్భంగా కేఫ్ నీలోఫర్ మేనేజింగ్ డైరెక్టర్ అనుముల శశాంక్ మాట్లాడుతూ ఈ ఐకానిక్ కేఫ్ నలభై వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. ఒకేసారి 700 మంది అతిథులకు ఆతిథ్యం ఇచ్చే సామర్థ్యం కలదన్నారు. భారతీయులకు ప్రియమైన టీ, బన్ మస్కా,బిస్కెట్లు వివిధ వంటకాలకు ఈ కేఫ్ ప్రసిద్ధి చెందిందన్నారు. ఇప్పుడు మరింత విస్తృతమైన మెనూతో వచ్చిందన్నారు. ఈ కొత్త అవుట్‌లెట్‌లో ప్రధాన ఆకర్షణగా రెండు టన్నుల 'నీలోఫర్ క్యాటిల్ ఆఫ్ లవ్' నిలవనుందన్నారు. ఈ కేఫ్ చిరస్మరణీయ ప్రయాణాన్ని ఇది ప్రతిబింబిస్తుందని చెప్పారు. సంప్రదాయాన్ని ఆధునికతతో మిళితం చేస్తుందన్నారు. తాజా, నాణ్యమైన వంటకాలు, విశేషమైన ఆతిథ్యం ప్రధానంగా ఉంటుందన్నారు. టీ, బన్ మస్కా,మలై బన్, కునాఫా చీజ్‌కేక్ వంటి క్లాసిక్ ఐటెమ్స్, మిల్లెట్ ఆధారిత వంటకాలు, రైస్ కాంబోలు, స్థానిక రుచుల సమాహారం కలవన్నారు. ఐటీ హబ్, అభివృద్ధి చెందుతున్న నివాస ప్రాంతాల్లో ఈ కేఫ్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అవుట్‌లెట్‌లోని రెండో అంతస్తు ప్రత్యేకంగా రూపకల్పన చేశామన్నారు .ఇది ప్రపంచ స్థాయి గెదరింగ్, పార్టీ జోన్‌లు, ఆత్మీయ సమావేశాలు, ప్రొఫెషనల్ మీటింగ్‌లకు అనువైన వేదికగా నిలుస్తుందన్నారు .అధికారిక, వ్యక్తిగత వేడుకలకు ఇది ఎంతో అనువుగా ఉంటుందన్నారు. ప్రధాన ఆకర్షణగా ఔట్ డోర్ డైనింగ్ ఏరియా కలదన్నారు. ఈ అవుట్‌డోర్ డైనింగ్ ప్రాంతం రాబోయే కాలంలో ఐకానిక్ డెస్టినేషన్ గా నిలిచే అవకాశం ఉందన్నారు. పర్యాటకులు,టీ ప్రేమికులు కేఫ్ నీలోఫర్ లో ప్రసిద్ధి చెందిన చాయ్,స్వీట్స్, స్నాక్స్‌ను ఆస్వాదించేందుకు ఇదొక అద్భుతమైన ప్రదేశం కానుందన్నారు. ప్రఖ్యాత ఐటీ హబ్‌ల సమీపంలో అద్భుత రుచులు, ఆధునిక నగర జీవనశైలిని మిళితం చేస్తూ.. మరుపు రాని అనుభూతిని అందిస్తుందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ చాయ్ అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మా ఆతిథ్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి ఇక్కడ సొంతిల్లు లాంటి అనుభూతి కలగాలన్నదే మా లక్ష్యమన్నారు. భోజనానికి వచ్చే ప్రతి అతిథికి ప్రత్యేక అనుభూతి కలిగించనున్నామని చెప్పారు. ఏబీఆర్ కేఫ్ అండ్ బేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నిర్వహిస్తున్న ఈ కేఫ్ నీలోఫర్ హైదరాబాద్ ప్రజలకు అత్యుత్తమ చాయ్, రుచికరమైన ఆహారాన్ని అందించడమే కాకుండా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, దేశవ్యాప్తంగా టీ పౌడర్, కుకీలు విక్రయిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేఫ్ వ్యవస్థాపకుడు, చైర్మన్ అనుముల బాబూ రావు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

- ఆశాలకు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటను అమలు చెయ్యకపోతే మార్చి 24న చలో హైదరాబాద్
- ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు



**సంగారెడ్డి , మార్చ్ 19 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి:-**

ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని పర్మనెంట్ చేయాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని పని భారం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశలకిచ్చిన హామీని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి,సాయిలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు బుధవారం రోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం AO కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000/-లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా (ది. 09-10-2023న) హైదరాబాద్, కోఠి కమీషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించాం. ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు గారు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. డైరెక్టర్ గారి హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చింది. 2024 ఫిబ్రవరి 9న, జూలై 30న, డిశెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ గారు స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. పై హామీల్లో ప్రింటెడ్ రిజిష్టర్స్ ఇచ్చారు. స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎంఎల్ఎలకు, ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులు బస్సు జాతా కూడా నిర్వహించారు. నిరంతరం అనేక ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశాలుగురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వచ్చే బడ్జెట్ సమావేశాలలో ఆశలకు ఫిక్స్ వేతనం 18000 నిర్ణయించాల ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి నాయకులు బాబురావు ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరలక్ష్మి యశోద నాయకురాలు శశికళ ప్రశాంతి గంగా సంగీత తుల్జమ్మ లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి

- షాద్ నగర్ ఆర్డీవోకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత



**మార్చి 19, ఫరూక్నగర్ ప్రజా జ్యోతి (ప్రతినిధి)**

షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని ఆసరా పెన్షన్లు ఇవ్వాలని మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు కనీస పని దినాలు 200 రోజులకు పెంచాలని పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ నిధులను విడుదల చేయాలని కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలని రోజువారీ కనీస వేగనం 800 పెంచాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా పని ప్రదేశంలో ఉపాధి హామీ కార్మికులకు సేఫ్టీ పరికరాలు మెడికల్ కిట్టు మంచినీటి సౌకర్యం తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు నర్సింలు యాదయ్య కృష్ణయ్య చంద్రకళ లక్ష్మయ్య తులసి అంజలి లింగమ్మ బుడ్డమ్మ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం పోరాట పంథా కొనియాడదగినది

- ఘనంగా మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి



**యాచారం, మార్చి 19 (ప్రజాజ్యోతి):**

బడుగు బలహీన వర్గాల కోసం మల్లు స్వరాజ్యం చేసిన పోరాట పంథా కొనియాడదగినదని సిపిఎం నాయకులుఅన్నారు. బుధవారం కురుమిద్దలో సిపిఎం ఆధ్వర్యంలో ఆ నాయకులు మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మడ్డి సురేష్ మాట్లాడారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు దొరలను, భూస్వాములను, రజాకార్లను తనదైన తెగువతో బెదిరించి ఎదిరించారని కొనియాడారు. 12 ఏళ్ల వయసులోనే తుపాకీ పట్టి మహిళల్లో పోరాట పటిమ, చైతన్యం నింపారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా కేంద్ర కమిటీ సభ్యులుగా ప్రజా సమస్యలపై తన పదునైన గళాన్ని విప్పిన ఘనత స్వరాజ్యందే అన్నారు. స్వరాజ్యం పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా రాములు గౌడ్


**– శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి, వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల మార్చి 19(ప్రజా జ్యోతి):** బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా బిజెపి సీనియర్ నాయకులు శంకర్పల్లి వాస్తవ్యులు రాములు గౌడ్‌ను నియమించారు. బుధవారం చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు అనంత్ రెడ్డి యువ నేత డాక్టర్ వైభవ్ రెడ్డి రాములు గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగురి ప్రవీణ్ రెడ్డి, జై సింహ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వాసుదేవ్ కన్నా, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి పది పరీక్షలు.. అన్ని ఏర్పాట్లు పూర్తి

**– 5 పరీక్షా కేంద్రాలు, హాజరుకానున్న 897 మంది విద్యార్థులు**



**యాచారం, మార్చి 19 (ప్రజాజ్యోతి):** రేపటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం విద్యార్థులకు ఏ ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఎంఈఓ పాండురంగారెడ్డి బుధవారం పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటుతో కలిపి ఇతర 20 పాఠశాలల నుంచి 897 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు గాను ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నందివనపర్తి జెడ్పీ హైస్కూల్, యాచారం జెడ్పి హైస్కూల్, యాచారం పుడమి హై స్కూల్, గున్గల్ మోడల్ స్కూల్లో ఎ,బి సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నందివన పర్తిలో – 200, యాచారంలో – 200, పుడమి హైస్కూల్లో – 196, మోడల్ స్కూల్ – ఏ సెంటర్లో 153, మోడల్ స్కూల్ – బి సెంటర్లో 148 మంది మొత్తం 897 మంది పరీక్షలకు సన్నద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. నిర్ణీత వ్యవధి కన్నా ముందుగానే విద్యార్థులు తమ హాల్ టికెట్లతో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## ఆత్మీయతకు ప్రతీక ఇఫ్తార్ బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్

**– లింగారెడ్డిగూడ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మెహరాజ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**

**– హాజరైన యువ నాయకులు వై. రవీందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు**



**మార్చి 19, ఫరూక్నగర్ ప్రజా జ్యోతి (ప్రతినిధి ):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని బీఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మెహరాజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, స్థానిక మాజీ ఎంపీటీసీ బిశ్వ రామకృష్ణ, నాయకులు ఎమ్మె సత్యనారాయణ, వీరేశం గుప్తా, చీపిరి రవి యాదవ్, సుధీర్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, శివ శంకర్, మల్లేష్ యాదవ్, మాదారం నరసింహ, ఆనంద్, అంచ రాజు, గోద లక్ష్మయ్య యాదవ్, లక్ష్మణ్, బలరాం, నవీన్ పులిజాల, బాబ ఘోరీ, సందీప్ సింగ్, రఫీఖ్, షరీఫ్, జంగయ్య తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగం మందకృష్ణ పోరాట ఫలితము ఎస్సీ వర్గీకరణ

**– ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ**



**చేవెళ్ల మార్చి 19(ప్రజా జ్యోతి):** మాదిగ అమరవీరుల త్యాగం 30 ఏళ్లుగా ఎస్సీల రిజర్వేషన్ కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా కార్య దర్శిబ్యాతల శివ శంకర్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ పాల్గొని మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సామాజిక ఉద్యమాల సూర్యుడు ప్రజానాయకుడు మాదిగల ఆత్మగౌరవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల అలుపెరుగని పోరాట ఫలితమే ఈ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వర్గీకరణ కు అనుకూలంగా మాట్లాడే వ్యవహరించే అనివార్య పరిస్థితులను తన పోరాటం ద్వారా తెలంగాణ రాష్ట్ర శాసనసభలు బిల్లు పెట్టేలాగా చేసి విజయవంతంగా బిల్లును సహకారం చేసుకోగలిగం. వర్గీకరణ బిల్లు ఆమోదం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ విద్యావంతులకు ఎంతో మానసిక ధైర్యం కొండంత ఆశ జీవితలపైన కలిగించిందన్నారు. మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ చేసిన సామాజిక పోరాటాలకు అన్ని రకాలుగా సహకరించిన సబండ కులాల ప్రజాస్వామ్యవాదులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరేళ్ళ అధ్యక్షులు గంగారం నరేష్, దామర గిద్ద అధ్యక్షులు చందు,గుండాల అధ్యక్షులు మల్లేష్,ఘనపురం అధ్యక్షులు ఇదులపల్లి రాములు,మల్కాపూర్ అధ్యక్షులు శాంతి కుమార్, అల్లవాడ అధ్యక్షులు శివంగాళ్ల విజయ్ కుమార్, గొల్ల పల్లి అధ్యక్షులు గాజులగూడెం వెంకటేష్, కందవడ అధ్యక్షులు మహేం దర్, కోజ్జంకి సత్యనారాయణ, శివంగాళ్ల సత్యనందం, చేవెళ్ల రమేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల మార్చి 19(ప్రజా జ్యోతి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం రామన్నగూడెం గ్రామంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి మక్బూల్ అధ్యక్షతన సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి హాజరై జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అధిక ధరలను నియంత్రించాలని కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకు రావడంలో విఫలం చెందిందన్నారు. కేంద్రంలో మోడీ వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేదవాళ్లు కొనలేని పరిస్థితిలో ఉన్నారని రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామాలలో ప్రజా సంఘాల నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఏఐ కేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యు డు సుధాకర్ గౌడ్, గీత పని వాళ్ళ సంఘం మండల కార్య దర్శి కృష్ణ గౌడ్, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ, ఎన్ఎఫ్ఐ డబ్బులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఏటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి, వెంకటమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిరుత పులి ఆనవాలను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు

- రైతులు పొలాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి
- పొలాల వద్ద పశువులను ఉండకుండా చూసుకోవాలి
- దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్



రాయపోల్ మార్చి 19 ప్రజా జ్యోతి

రాయపోల్ -తిమ్మక్ పల్లి గ్రామ శివారుల మధ్య ఉన్న గల్వని చెరువు ప్రాంతంలో చిరుత పులి మంగళవారం చిరుత పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు చిరుత పులి ఆచూకీ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. బుధవారం దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ గ్రామాలు సందర్శించి రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ - తిమ్మక్ పల్లి గ్రామాల మధ్య ఉన్న గల్వని చెరువు దగ్గర వ్యవసాయ పొలాలలో చిరుత పులి సంచరిస్తున్నట్లు రైతులు చూసి సమాచారం అందించడంతో చిరుత పులి జాడ కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిరుత పులి ఎప్పుడు ఒకే చోట నివాసం ఉండదని తరచూ తిరుగుతుంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు గొర్రెలు మేకలు, పశువులను పొలాల వద్ద ఉంచకుండా ఇండ్లలోకి తీసుకొచ్చుకోవాలన్నారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. చిరుత పులి జాడ కోసం అటవీశాఖ అధికారుల ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. పొలాల వద్దకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులెవరూ పొలాల చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య, సెక్షన్ ఆఫీసర్లు హైమద్ హుస్సేన్, బీట్ ఆఫీసర్లు జహంగీర్, వేణు, కానిస్టేబుల్ స్వామి, ఎస్బి కానిస్టేబుల్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించిన బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాజా గౌడ్



రాయపోల్ మార్చి 19 ప్రజా జ్యోతి

గ్రామాలలో మౌలిక వసతులు, అంతర్గత సిసి రోడ్లు అభివృద్ధి కోసం మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రజల ద్వారా సిసి రోడ్లు ప్రారంభించడం జరిగిందని రాయపోల్ బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఉపాధిహామీ నిధులతో అంతర్గత సిసి రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ప్రజలకు సరైన రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇట్టి సమస్యను మెదక్ ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వడ్డేపల్లి గ్రామానికి 10 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కావున గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. వడ్డేపల్లి గ్రామానికి 10 లక్షల నిధులు మంజూరు చేసినందుకు మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయి, వేణు, చందు, వీరేష్, రాజు, బాలరాజ్, యాదగిరి, చింటూ, శ్రీకాంత్, మహేష్, గణేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మక



తొగుట మార్చ్ 19 (ప్రజా జ్యోతి ):

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ ఏళ్లుగా నిరీక్షిస్తున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చరిత్రాత్మకమని అన్నారు. బుధవారం తొగుట మండల కేంద్రంలో టీపీసీసీ పిలుపుమేరకు అసెంబ్లీ లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ అగ్రనేతలు,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగి స్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజ కీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని కొనియాడారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీలో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాగల కొండల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొంగరి నర్సిములు, బెజ్జనబోయిన అనిల్, భూపాల్ రెడ్డి, బషీర్, కనకయ్య, యాదగిరి, చిక్కుడు గోపాల్, బాలమ లు, అన్వర్, పంది రాజు, సతయ్య, కిష్టయ్య, మండల అధ్యక్షులు ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుపై సీఎంకు కృతజ్ఞతలు

– చేవెళ్ల కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్

చేవెళ్ల మార్చి 19(ప్రజా జ్యోతి):



మాదిగ మాదిగ ఉపకులాల 30 ఏళ్ల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ పోరాటానికి బాసటగా నిలిచి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయస్ఫూర్తికి అను గుణంగా పార్లమెంటరీ పార్టీ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచనలకు మేరకు ఎస్సీ కులాల్లో అన్ని వర్గాలకు విద్యా ఉద్యోగ రంగా ల్లో అవకాశాలు సమాన పంపిణీ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేవెళ్ల కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు కోసం కృషిచేసిన ప్రజాప్రతినిధులు ఉద్యమాన్ని నడిపిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగాలని కోరారు.

# ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :



కొండపాక మండల ఎం.ఆర్.పి.ఎస్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకు న్నారు. దుద్దెడ ఎల్లమ్మ దేవాల యం వద్ద ఎంఆర్పిఎస్ నాయకులు సమా వేశమైన అనంతరం నూతన కమిటీని ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షులు లింగాపురం నర్సింలు, దొమ్మాట గండ య్యల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఎం ఆర్ పీ ఎస్ మండల నూతన అధ్యక్షునిగా దొమ్మాట చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా వీరుపాక సంజు, వెల్మటూర్ రాజు, ప్రధాన కార్య దర్శిగా ఇద్దూం శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా ససువాల రవి, సహాయ కార్యదర్శిగా తలపాక పరశరాములు, మినకూరి స్వామి, కార్యవర్గ సభ్యులుగా సురేష్ ,రాజు, సాయికిరణ్, మల్లేశం తదితర లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. మండల అధ్యక్షునిగా ఎన్నుకొని బాధ్యతలను అప్పగించి నందుకు ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# '30 ఏళ్ల పోరాటం. కుల గణన'

-మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రవి



రాయపోల్ మార్చి 19 ప్రజా జ్యోతి.

మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం వల్లనే కుల గణన బిల్లు అసెంబ్లీలో చట్టబద్ధత చేశారని రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చి స్వీట్లు ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బందారు సంతోష్, ప్రధాన కార్యదర్శి నర్సింలు, రాయపోల్ గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు స్వామి, ఉదయపూర్ గ్రామ అధ్యక్షులు కర్ణాకర్, తుడుమ్ వాల్మీకి, గణేష్, చింతకింది కనకరాజు, అయ్యగల్ల రవి, సాయి, కనకయ్య, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి



చేర్యాల ప్రజాజ్యోతి :

10వ తరగతి విద్యార్థులు ఇష్టం గా చదవాలని కన్న తల్లిదండ్రుల కి సొంత ఊరుకు జిల్లా లో మంచి స్థానం తీసుకొని రావాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ అన్నారు. పోతిరెడ్డి పల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్ పెన్నులు అందజేసిన పర్వతాలుకి ఉపాధ్యాయులు. విద్యార్థులు గ్రామ ప్రజలు అభినందనలు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ రచ్చ కిష్టయ్య గ్రామ నాయ కులు గర్నెపల్లి చంద్రం. కొక్కొ0డ వినోద్. పోలజు రాజబాబు దుబ్బాక కనకయ్య పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

– అంగన్వాడి టీచర్ సుల్తానా సుల్తానా ఉమర్



రాయపోల్ మార్చి 19 ప్రజా జ్యోతి

అంగన్వాడీ కేంద్రాలను గర్భిణులు బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ అంగన్వాడి కేంద్రం-3లో ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ వినియో గించుకోవాలన్నారు. చిన్నారులు అందరూ అంగన్వాడి కేంద్రం సంరక్షణలో ఉండాలన్నారు. గర్భిణీ మహిళలు మామూలు సమయంలో తీసుకునే ఆహారాన్ని గర్భిణీ సమయంలో తీసుకుంటు న్నారని దానివల్లనే శిశు మరణాలు పెరుగుతున్నాయన్నారు. గర్భిణీ మహిళలు సమతుల పోషకాహారం తీసుకున్నాప్పుడే పుట్టబోయే బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు. బాలింతలు, గర్భిణీ మహిళలు ప్రతిరోజు పాలు, గుడ్డు, ఆకుకూరలు, మాంసకృత్తులు, పప్పు వంటి సమతుల ఆహారాన్ని తీసుకుంటూ వైద్యుల సలహాలు పాటిస్తే పండంటి బిడ్డకు జన్మనిస్తారని పేర్కొన్నారు. కాబట్టి గర్భిణీ, బాలింత, మహిళలు చిన్నారుల అందరికీ అంగన్వాడీ కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప, అంగన్వాడి ఆయా పెంటమ్మ, గర్భిణి, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాంసాగర్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం

–మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి



రాయపోల్ మార్చ్ 19 ప్రజా జ్యోతి

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రాంసాగర్ పాఠశాల వార్షిక దినోత్సవంలో పాల్గొన్నారు.రాంసాగర్ గ్రామానికి చెందిన కాస కృష్ణ, దండు జగన్ ఇద్దరు యువకులు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి కూడా ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. అబ్దుల్ కలాం మాటలు గుర్తు చేస్తూ కలలు కనండి వాటిని సాకారం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలని తెలియజేశారు. పాఠశాల వార్షికోత్సవం ప్రతియేటా నిర్వహి స్తున్నామని ఈ సంవత్సరం కూడా అట్టహాసంగా నిర్వహించా మన్నారు. వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో సమయాన్ని వృధా చేయ కుండా అన్ని సబ్జెక్టులు పూర్తిగా చదవాలన్నారు. ఎలాంటి సందేహా లున్నా ఉపాధ్యాయులతో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పేర్కొన్నారు. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన కాస కృష్ణ, దండు జగన్ లను పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, సిఆర్పి స్వామి గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కులగరణతో బలహీన వర్గాలకు న్యాయం కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి




సిద్దిపేట ప్రజాజ్యోతి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే బిసి కులగణన చేపట్టి అసెంబ్లీ ఆమోదం తెలపడం ద్వారా బీసీలకు ఎంతో మేలు జరుగుతుందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన బీసీ సబ్ ప్లాన్, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు తీరుపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీగా అమలులో భాగంగా చేపట్టిన ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న ప్రజా సంక్షేమ అమలు ప్రక్రియను చూసి తట్టుకోలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు రైతు సంక్షేమాన్ని మరిచిన బి ఆర్ ఎస్ ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తుందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కు సఖ్యత లేక నిధులు పూర్తిగా నిలిపివేశారన్నారు. ఇప్పుడు ఆ రెండు పార్టీలకు కాంగ్రెస్సు ప్రశ్నించే హక్కు లేదని తెలిపారు. ఈ కార్యక్రమం లో పి ప్రదీపురెడ్డి కె రాజిరెడ్డి చంద్రశేఖర్ సురేందరరెడ్డి పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి కొత్తపల్లి వినోద్ కుమార్







నాగర్ కర్నూల్,(టౌన్)మార్చ్ 18 ప్రజా జ్యోతి

ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ నిరుద్యోగ యువత రాజు యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగర్కర్నూల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపల్లి వినోద్ కుమార్ పిలుపు నిచ్చారు. నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోబుధవారం ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి రాజీ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ ఆమోదబిలి ఏకగ్రీవంగా పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద స్వయం ఉపాధి రుణాలు రూపాయలు 6000 కోట్ల వరకు మంజూరు చేస్తారని,ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఎవరైనా ఏప్రిల్ 5-2025 తేది వరకు ఆన్లైన్ విధానంగా దరఖాస్తు చేసుకోవచ్చని,ఈ పథకం కింద ఒక్కొక్కరు 50 వేల నుంచి 4 లక్షల వరకు లబ్ది పొందవచ్చని,ఈ ఏడాదికి రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది యువతకు రూపాయలు 6 వేలకోట్ల ఖర్చుతో ప్రభుత్వం రాయతీ రుణాలు ఈ పథకం కింద మంజూరు చేయనుందని అని అన్నారు. ఈ పథకాల ద్వారా స్వయం ఉపాధి పథకం ఏర్పరచుకుని ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్నటు వంటి ఈ ప్రభుత్వ రాయతిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షు లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు

నాగర్ కర్నూల్ మార్చ్ 19( ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన నల్లమలకు చెందిన వేముల నరేందర్ రావు బుధవారం ఉమామహేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజ మరియు అభిషేకాలు నిర్వహించారు. కాగా ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున ఉమామహేశ్వర క్షేత్రం వద్ద తరలివంచి నూతన అధ్యక్షునికి స్వాగతం పలికారు. బీజేపీ జిల్లా అధ్యక్ష పదవి అచ్చంపేట ప్రాంతానికి చెందిన వారికి రావడంపట్ల అచ్చంపేట బీజేపీ నాయకులు ఆనందం వ్యక్తంజేశారు. బీజేపీ ఆవిర్భావం నుండి ఉమ్మడి పాలమూరులో ఉన్న అచ్చంపేటకు మొదటిసారి అవకాశం రావడం పట్ల బీజేపీ శ్రేణులు జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన వేముల నరేందర్ రావు కి ఉమామహేశ్వర ఆలయం వద్ద అధ్యక్షునికి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో రాబోయే లోకల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగర వేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు . ఉమామహేశ్వర క్షేత్రం



ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన కొనియాడారు .కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత మండికారి బాలాజీ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొక్తాల రేణయ్య ,జిల్లా కార్యదర్శి కుందేళ్ల సైదులు ,తేజస్విని ,జ్యోతి ,ఆంజనేయులు ,పెద్దయ్య యాదవ్ , వావిలాల రమేష్ , సురేందర్ రెడ్డి , మహేష్ , సలేశ్వరం ,మహేష్ యాదవ్ , జగ్గూ యాదవ్ , అంజిలు అచ్చంపేట, ఉప్పునుంతల, బలమురు ,లింగాల మండలాల నాయకులు తదితరులు ఉన్నారు

# దివ్యాంగులను సామాన్య వ్యక్తులవలె గౌరవించాలి ఏసీపి శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూల్, మార్చ్ 19 ప్రజా జ్యోతి

దివ్యాంగులను సామాన్య వ్యక్తుల వలె గౌరవించాలని డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఏసీబీ శ్రీరామ్ ఆర్య అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నాగర్కర్నూల్ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు శనివారం తాడూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో దివ్యాంగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఏసిపి శ్రీరామ్ ఆర్య మాట్లాడుతూ దివ్యాంగులను వైకల్యం కారణంగా చిన్నచూపు చూడరాదని వారి యొక్క స్వేచ్ఛను హరించరాదని వారిని కూడా సామాన్య వ్యక్తుల వలె గౌరవించాలని ,వారికి గల వైకల్యాన్ని మానవత్వంలో భాగంగా గుర్తించి గౌరవించాలని దివ్యాంగులను ఎవరైనా అవమాన పరిచిన, వారిపై దాడి చేసిన,లైంగికంగా వేధించినా,ఆహారం ఇవ్వక పోయినా అలాంటి వ్యక్తులను దివ్యాంగుల హక్కు చట్టం 2016 ప్రకారం ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష తో పాటు 50,000 నుండి 50,00,000 వరకు జరిమానా విధించవచ్చని, దివ్యాంగులను తల్లిదండ్రుల నుంచి విడదీయరాదని, దివ్యాంగుల



సంక్షేమం కోసం ప్రభుత్వం స్థానిక సంస్థలు, పునారవాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని చట్టం చెబుతుందని అన్నారు. దివ్యాంగులు తమ సమస్యల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1444162 కు ఫోన్ చేసి రక్షణ పొందచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, పారా లీగల్ వాలంటీర్, అరుణ గ్రామ ప్రజలు పత్రికా సోదరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్ సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి

అలంపూర్, మార్చి 19(ప్రజా జ్యోతి) :

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అసెంబ్లీలో 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించిందని సిపిఎం జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి బుధ వారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలకు, ఇప్పుటి బడ్జెట్ లో కేటాయింపులను చూస్తే హామీలను విస్మరించినట్లుగా ఉందని అన్నారు. ప్రాజెక్టులకు ఈ బడ్జెట్లో కేటాయింపులు తగ్గించారని, ప్రాజెక్టుల్లో పురోగతి ఉండే అవకాశం లేదని చెప్పారు. అదేవిధంగా 6 గ్యారంటీల అమలు కోసం కేటాయించిన నిధులలో ఏమాత్రం స్పష్టత లేదని, అవి అమలయ్యే పరిస్థితి లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలో 30 లక్షల పైచిలుకు అర్హులు ఉంటే కేవలం 5 లక్షల కే సరిపడా నిధులు కేటాయింపు చేశారని అన్నారు. వ్యవసాయ కూలీలు రాష్ట్రంలో 40 లక్షల పైచిలుకు అర్హులు ఉంటే, కేవలం నాలుగు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు కేటాయింపు చేశారన్నారు. రైతాంగానికి గతం కంటే ప్రస్తుతం తక్కువ నిధులు కేటాయింపు చేయడం, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎన్నికలకు ముందు డిక్లరేషన్ల పేరుతో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ బడ్జెట్లో నిధులను కేటాయించే విషయంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో మైనార్టీల కు ఇచ్చిన కేటాయిం పులు, విద్యా రంగానికి కేటాయిం చిన కేటాయింపులు, గతం కంటే



తక్కువగా ఉన్నాయని దీని ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేసే దిశగా ఏమాత్రం ప్రయత్నం లేదని విమర్శించారు. ఆసరా పింఛన్ల కేటాయిం పులు మహిళలకు రూ.2500 వీటిని పూర్తిగా విస్మరించడం జరిగింద న్నారు. ఈ బడ్జెట్‌ను మరొకసారి పరిశీలించి ఎన్నికల హామీల కు అను గుణంగా కేటాయింపులు చేసి ఖర్చు పెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



నాగర్ కర్నూల్, మార్చ్ 19 ప్రజాజ్యోతి

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశి ఇ ట్యాల దగ్గర మెయిన్ బ్రిడ్జిపై నాగర్కర్నూల్ వైపు వస్తున్న స్కూటీని వెనకనుంచి ఓ కారు ఢీ కొట్టిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దకొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ మహేందర్ పనులు ముగించుకుని నాగర్కర్నూల్ వస్తుండగా దేశి ఇటిక్యాల దగ్గర ఈ ఘటన జరిగింది.ఈ ప్రమాదంలో అతని తలకు తీవ్ర గాయాలవగా స్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించారు,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 23న సిద్దిపేటలో జాబ్ మేళా

- ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళల కోసం జాబ్ మేళా

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రజాజ్యోతి :



సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతి (మహిళ) ల కోసం ఈ నెల 23వ తేదీ ఆదివారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రం లోని విపంచి కళా నిలయంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు బుధవారం తెలిపారు.ఈ సందర్బంగా మాట్లాడుతు సిద్దిపేట నియోజకవర్గంలోని మహిళల కోసం హైదరా బాద్‌లోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ' క్యాస్ విన్నింగ్ టుగేధర్' వారి సౌజన్యం తో సిద్దిపేట లో నిర్వస్తున్నట్లు చెప్పారు. 18 సం. వయస్సు పై బడిన మహిళలు, అర్హత 10, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు.. ఈ జాబ్ మేళా లో సెలక్షన్ అయిన మహిళలకు 15 రోజల పాటు ట్రైనింగ్ ఇచ్చి జాబ్ లో తీసుకుం టారని చెప్పారు.. కావున సిద్దిపేట నియోజకవర్గ పరిసరా ప్రాంతం లోని నిరుద్యోగ యువతి ( మహిళలు ) లు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. సంప్రదించాల్సినవివరాలు :9441799884/9848999990/o91 99898 08022

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- మ్యాకల కనకయ్య ముదిరాజ్



మర్కూక్ మార్చి 19(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన మన్నే వెంకటయ్య గత మూడు రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు మార్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ తాడేం గణేష్ కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

మర్కూక్ మార్చి 19(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన జుట్టు లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ బుధవారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, జుట్టు సుధాకర్ , అంబదాస్ గౌడ్, బోయిని మల్లేష్, మ్యాకల శ్రీనివాస్, అంజి, బాలస్వామిలతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

## ఈనెల 26న పురుషులకు వ్యాసెక్టమి ఆపరేషన్ శిబిరం

**-మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.రఘు**

నాగర్ కర్నూల్ మార్చ్ 19 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో ఈ నెల 26న బుధవారం నాడు ఉదయం 11 గంటలకు పురుషులకు ఎలాంటి కొట్టు కోతా లేకుండా ఎన్.ఎస్. వి (స్కేల్పెల్) వ్యాసెక్టమి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రఘు తెలిపారు. ఆసక్తి గలవారు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, సెల్ నెంబర్తో హాజరు కావాలని వారికి ఎలాంటి కొట్టు,కోత లేకుండా ప్రత్యేక వైద్య నిపుణులచే ఆపరేషన్ ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని కేవలం రెండు నిమిషాలలో ఆపరేషన్ చేసి ఉచితంగా మందులు ఇచ్చి పంపుతున్నట్లు అయినా తెలిపారు. మరిన్ని వివరాల కోసం డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి (సెల్ నెంబర్ 9014932408)లో సంప్రదించారని ఆయన కోరారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి 14 రోజులు రిమాండ్

నారాయణపేట జిల్లా ప్రజాజ్యోతి మార్చి19:

మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడిని రిమాండ్ తరలింపు మద్దూర్ మండలానికి చెందిన 17 సంవత్సరాల ఒక మైనర్ బాలికను నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం బల్లు నాయక్ తండా చెందిన ధనావత్ పవన్ కుమార్ తండ్రి పేరు ధనావత్ బాలు వయస్సు 23 సంవత్సరాలు అనే వ్యక్తి ఇంస్టాగ్రామ్ లో పరిచయం చేసుకొని ప్రేమ పేరుతో మోసగించి ఆమెను బలాత్కారం చేసినాడని బాధితురాలి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకొని కోస్గి న్యాయస్థానం నందు ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ అతడికి 14 రోజులు రిమాండ్ విధించనైనది, నిందితుడిని సబ్ జైలుకు తరలించడం జరిగిందని విచారణ అధికారి ఎ.సైదులు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కోస్గి తెలిపారు.

## అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

**-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**



నాగర్ కర్నూల్ (టౌన్), మార్చ్ 19 ప్రజా జ్యోతి

జిల్లాలో 10వ, తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఏమైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు .బుధవారం జిల్లా విద్యాధికారి కార్యాలయం లో చీఫ్ సూపర్డెంట్లు,డిపార్ట్మెంటల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మార్చి 21వ తేదీ నుండి ఏప్రిల్ 2వ, తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని,జిల్లాలో జరిగే పరీక్షలను ప్రశాంత వాతావరణ నిర్వహించాలని అధికారుల ను ఆదేశించారు. అరగంట ముందుగా పరిక్ష కేంద్రానికి చేరు కోవాలని, ఐదు నిమిషాల వరకు ఆలస్యం మాత్రమే అనుమతి ఉంటుందని ఆ తర్వాత వచ్చే విద్యార్థులకు పరీక్ష కేంద్రాలకు అనుమతి ఉండదని స్పష్టంగా తెలిపారు. పరీక్షల షెడ్యూల్:ు మార్చి 21న మొదటి భాష, మార్చి 22న రెండవ భాష,మార్చి 24న ఇంగ్లీష్, మార్చి 26వ తేదీ గణితం,మార్చి 28 ఫిజిక్స్, మార్చ్ 29 బయాలజీ,ఏప్రిల్ 2వ, తేదీన సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నట్లు అని తెలిపారు.

# పదవతరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- పరీక్ష కేంద్రంలోకి ఎవరిని కూడా అనుమతించేది లేదు
- విధులు నిర్వహించే అధికారులు ఎవరూ సెల్ఫోన్లు వాడకూడదు
- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్
- జిల్లా విద్యాధికారి రేణుక దేవి




తాండూర్ మార్చి19 ప్రజా జ్యోతి :

ఈ నెల 21 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలలో ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా దినప కలెక్టర్ సుధీర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు తాండూర్ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణ అధికారులు, ఇన్విజిలేటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. తాండూర్లో 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 2745 మంది విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. తాండూర్ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన సంబంధిత అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్, తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి, డీఈవో రేణుకా దేవి, సీఐ సంతోష్ కుమార్, ఎంపీడీవో విశ్వ ప్రసాద్,తహసీల్దార్ తారసింగ్, మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ల కళ సాకారమైంది..చాలా సంతోషం

- క్లబ్ నూతన భవన నిర్మాణం ప్రారంభం
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు


ప్రజాజ్యోతి మెదక్ ప్రతినిధి :



మెదక్ జిల్లా జర్నలిస్ట్ల కళ సాకారమైందని మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన భవనంను ప్రారంభించడం సంతోషకరమని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని స్టేడియం దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని వేద పండితులు వైద్య శ్రీనివాస్ మంత్రోత్సహరణల మధ్య క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్,కార్యదర్శి ప్రసాద్లతో పాటు సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించారు. అనంతరం జర్నలిస్ట్లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్కు శాలువా కప్పి, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ కల ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం సంతోషమన్నారు.జర్నలిస్టుల సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పి ఆర్ ఎస్ ఈఈ జగదీశ్వర్, ఈఈ నర్సిములు, డిఈఈ పాండు రంగా రెడ్డి, ఎఈ సల్మాన్, ప్రెస్ క్లబ్ భాద్యులు కామాటి కిషన్, నర్సింహా చారి, సంగమేశ్వర్, శంకర్ దయాల్ చారి,శ్రీధర్, చంద్రశేఖర్ రావు, అశోక్, వికాస్, నాగరాజు శర్మ, గోపాల్ గౌడ్, రామకృష్ణ గౌడ్, నాగరాజు, రాజగౌడ్, శరత్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, శేఖర్, రమేష్, వికాస్, సందీప్, సిద్దేశం, రహమత్, రియాజ్, శేఖర్, రామకృష్ణ, కార్తిక్, లక్ష్మీనారాయణ, మురళి, ఫారుక్ హుస్సేన్, వసీం, గోవర్ధన్ రెడ్డి, రమేష్ గౌడ్, మల్లికార్జున్, సుభాష్, అంజనేయులు, గట్టయ్యతో పాటు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ కృపా కటాక్షరతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి




- వచ్చే జాతర కల్లా ఆలయానికి మంజీరా నీరు అందిస్తా
- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సునీత రెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి19

నల్ల పోచమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని తునికి లో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆలయ ఈవో రంగారావు ఆలయ పూజారులు శివప్ప రాజేష్ విగ్నేష్ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈవో రంగారావు ఎమ్మెల్యే సునీత రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తునికి నల్ల పోచమ్మ అంటే కోరిన కోరికలు తీర్చే దయగల తల్లి అని ఆమె కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు పంటలు ఇండకుండా రైతులపై తల్లిదయ ఉండాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మవారి దయతో ఇచ్చిన గ్యారెంటీలు నెరవేర్చి ప్రజలు బాగుపడాలన్నారు ఆలయ కమిటీ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు అలాగే నీటి ఎద్దడి లేకుండా వచ్చే జాతర కల్లా మంజీరా నీరును అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, మాజీ ఎంపీపీ రాజు నాయక్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్ మాజీ సర్పంచులు ఎల్లం, సాయ గౌడ్, నాయకులు సాయిలు ,కొండల్ రెడ్డి మాణిక్య రెడ్డి ,ఆమర్ సింగ్ రాథోడ్, మహేందర్ రెడ్డి ,కిరణ్ గుప్తా కోల శ్రీనివాస్, మహేష్ గౌడ్, శేకర్, టిఆర్ఎస్ నాయకులు భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటానికి పాలాభిషేకం

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ బిల్లు బీసీ రిజర్వేషన్ 42 శాతం బిల్లును ఆమోదించిన సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి సర్వాణి సరోజ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ఎస్సీ వర్గీకరణ అవ్వడానికి కీలకపాత్ర పోషించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణకు ఆమోదం తెలుపడం జరిగింది.అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఈ బిల్లు వల్ల బీసీ లకు ఉద్యోగ,ఉపాధి రంగాలలో న్యాయం జరుగు తుందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సి వర్గీకరణ బిల్లును ఆరు నెలల్లో పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదనీ తెలంగాణ రాష్ట్రంలో మొదటి నుండి దళితులకు అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జోగి పేట ఏఎంసి వైస్ చైర్మన్ సత్యనారాయణ మాజీ వైస్ ఎంపీపీలు



మల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ సర్పంచులు పాపయ్య, రామచందర్ ,సక్రు , ఎన్ఎస్ యువ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ ,మైనారిటీ జిల్లా అధ్యక్షులు మజార్, ఏఎంసీ డైరెక్టర్ సంగమేశ్వర్, నాయకులు నాగరాజు ,సాయిబాబా,మల్లేశం, యాద గౌడ్ ,లక్ష్మణ్, సాగర్,అనిల్ కుమార్, శేషసాయి గౌడ్, సాయగౌడ్ , సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ ) జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ 2025 - 2026 సంవత్సర బడ్జెట్ పేద ప్రజల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదు. ఈ బడ్జెట్లో తెలంగాణ ప్రజలకు దక్కేది గుండు సున్న ప్రతి రంగానికి ప్రతి వర్గానికి వెన్నుపోటు 6 గ్యారంటీలతో పాటు ఎన్నికల హామీలకు మంగళం అన్ని వర్గాలను మోసం చేసిన బడ్జెట్ ఇది 40% కమిషన్ల కాంగ్రెస్ బడ్జెట్ ఇచ్చిన మాటకు కాకుండా ఢిల్లీకి మూటలు పంపడం పైననే దృష్టి ప్రజల కష్టాల పైన ధ్యాస లేని బడ్జెట్ ప్రజాధనాన్ని పంచిపెట్టే కుట్ర ఆటో డ్రైవర్ నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరికీ మోసమే ఇది ట్రిలియన్ డాలర్ల అప్పు దిశగా ఉన్న బడ్జెట్ ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ని తీవ్రంగా వ్యతిరే కిస్తున్నాం రంకెలు కాదు రేవంత్ రెడ్డి - అంకెలు ఎక్కడ పోయినై. ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పోతుంది. పరి పాలనకు చేతకాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ఈ బడ్జెట్ లో 6 గ్యారంటీలు గోవిందా, మహిళలకు 2500 గోవిందా, వృద్ధులకు 4000 పింఛన్ గోవిందా, విద్యార్థినిలకు స్కూటీలు గోవిందా ఇచ్చిన హామీలపైన బడ్జెట్ లో ప్రస్తావించ లేదు. తులం




బంగారం గోవిందా, నిరుద్యోగ భృతి గోవిందా, చేనేతకు మా హయంలో 1200 కోట్ల రూపాయిలు కేటాయిస్తే ఇవాల చేనేత కార్మికులకు 300కోట్లు కేటాయిస్తూ పరిమితం చేశారు. ఆటో గురించి ప్రస్తావనే లేదు గొల్ల కురుమ యాదవ సోదరుల ప్రస్తావన బడ్జెట్ లో లేదు ముదిరాజ్ ల ముచ్చట లేదు వైన్స్ షాపులో 25 శాతం రిజర్వేషన్ గౌడన్న లకు ఇస్తామనీ హామీ ఇచ్చారు. అది ప్రస్తావన లేదు. దళిత సోదరులను మోసం చేశారు అతి గతి లేని రైతు భరోసా సగం పూర్తి కానీ రైతు రుణ మాఫీ, నిరుద్యోగులకు ఒక్క హామీ ఇవ్వలేదు ఉద్యోగాలు ఇచ్చింది కెసిఆర్ , కాగితాలు ఇచ్చింది ఈ సన్యాసి ప్రభుత్వం. విద్యా భరోసా గురించి ప్రస్తావన లేదు గురుకుల పాఠశాలలో పిల్లల చనిపోతే పట్టించుకోలేదు.

# ఫోటో ఫన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల కేంద్రం బస్టాండ్ ఆవరణంలో ప్రతి యేట ఫోటోఫన్ యాజమాన్యం ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి వేసవి చలి వేంద్రంను జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ మజార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రంను మండల కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ సర్వాణి సరోజ మల్లేశం ప్రారంభించారు. మానవ సేవే మాధవ సేవ అనే విధంగా సమాజ సేవ చేస్తున్న మజార్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి ,మాజీ ఎంపిటీ సీ సక్రు నాయక్, సీనియర్ నాయకులు విద్యా సాగర్, రాష్ట్ర యన్ యస్ యువ కార్యదర్శి మహేష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్



మండల అధ్యక్షులు సంగమేష్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**- మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి**



మండలంలోని కొత్తచెరువు తాండ పంచాయతీ గుగ్లూ లోత్ తండాకు చెందిన లక్ష్మణ్ చెరువు మునిగి మృతి చెందాడు దీంతో బుధవారం విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి మృతుడు లక్ష్మణ్ కుటుంబానికి 5000 రూపాయిలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్ యువ నాయకులు శంకర్ మల్లేశం పోచయ్య తదితరులు ఉన్నారు

# ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం పొందాలి

**-ఆసుపత్రిలో ఆధునిక పరికరాల ప్రారంభం**

**-సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు**

నాగర్ కర్నూల్, మార్చ్ 19 ప్రజాజ్యోతి



ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న గర్భిణులకు మెరుగైన సేవలు అందించేందుకు, సాధారణ ప్రసవాలు చేసేందుకు అధు నాతన హైడ్రాలిక్ టేబుల్లను వినియోగించేందుకు ఆసుపత్రిలో లేబర్ రూమ్లో అధునాతన పరికరాలను ప్రారంభించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు తెలిపారు. ప్రతి గర్భవతి ప్రభుత్వం ప్రభుత్వా సుపత్రిలోనే ప్రసవం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# దశాబ్దాల కల నెరవేరిన వేళ

**- కాంగ్రెస్ దళిత నాయకుల ఆధ్వర్యంలో**

**- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**



కొడంగల్ మార్చ్ 19 ప్రజా జ్యోతి న్యూస్: కొన్ని దశాబ్దాల నుండి ఎస్సీ వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తూ వచ్చిన పార్టీలు మంగళవారం రోజు అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఎస్సీ వర్గీకరణను ఆమోదించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇతర పార్టీల నాయకులు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బుధవారం కొడంగల్ అంబెడ్కర్ కూడలిలో సిఎం చిత్రపటానికి కాంగ్రెస్ దళిత నాయకులు పాలా భిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మండల ప్రచార కార్యదర్శి ఎస్ సోమశేఖర్. టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము. కాంగ్రెస్ నాయకులు దస్తప్ప కమ్మరి సాయిలు అశోక్ ప్రకాష్ శ్రీను సాయిలు లక్ష్మప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఉత్తీర్ణత సాధించాలి :

కోడంగల్ మార్చ్ 19 ప్రజా జ్యోతి న్యూస్ ::



పాతకొడంగల్ లోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాలను సందర్శించిన కొడంగల్ తాసిల్దార్ విజయ కుమార్ ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేశారు విద్యార్థులు ప్రశాంతమైన వాతా వరణంలో పదవ తరగతి పరీక్షలు రాయాలని ప్రభుత్వ రెసిడెన్షి యల్ పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని విద్యార్థులకు ఆయన ఆల్ ది బెస్ట్ చెప్పారు అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు బియ్యం రోజువారి సరుకులు నిల్వ ఉంచే ప్రాంతాన్ని పరిశు భ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన మండల పరిధిలోని రెడ్డిపల్లి గేటు 765డీ పై చోటు చేసుకుంది. బుధవారం నర్సాపూర్ ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం దుండిగల్ గ్రామానికి చెందిన గడ్డమీద మహేష్ (33)మంగళ వారం నాడు రెడ్డిపల్లి గ్రామంలోని బంధువుల ఇంటికి రాగ,పని నిమిత్తం రెడ్డిపల్లి చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా నర్సాపూర్ నుండి మెదక్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని లారీ ఢీకొట్టడంతో కాళ్లు నుజ్జునుజ్జాయి మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి భార్య శృతి ఫిర్యాదు మేరకు ఎస్సై లింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, మార్చి 19 (ప్రజా జ్యోతి) :**

అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే ఎంతటి వారైనా సహించేది లేదని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మ చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ పనులన్నీ పూర్తయ్యాయని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తిచేస్తామని అన్నారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ను మళ్లిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తిచేస్తున్నామని తెలియచేసారు. ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, కుమార్, రామకృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

- రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం.
- ఇందిరమ్మ రాజ్యంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుంది
- జర్నలిస్ట్ ల నూతన భవనం ప్రారంభించడం సంతోషకరం
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్
- రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..

మెదక్ (ప్రజాజ్యోతి)

ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా జనాభా లెక్కల ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయం అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయ నడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ




నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు, రామాయంపేట మండల నాయకులు సుప్రభాత్ రావు, యాదగిరి, రమేశ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, చిన్నశంకరంపేట మండల నాయకులు రాజిరెడ్డి, సాన సత్యనారాయణ, గోపాల్ రెడ్డి, నార్సింగి మండల అధ్యక్షులు, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి, శంకర్, సిద్దయ్య, హావేళిఘణపురం మండల నాయకులు లక్కరు శ్రీనివాస్, యువజన జిల్లా అధ్యక్షులు పరుశురాం గౌడ్, మెదక్ పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ లు మేడి మధుసూదన్ రావు, ముస్లాపురం రాజలింగం, ఆవారి శేఖర్, ప్రవీణ్ గౌడ్, రాగి అశోక్, లక్ష్మీనారాయణ గౌడ్, బొద్దుల క్రిష్ణ, వసంత్ రాజ్, సమీయొద్దీన్, గోదల సాయి, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మంగ మోహన్ గౌడ్, భూపతి యాదవ్, మహిపాల్, సుభాష్ చంద్రబోస్, ముజాబ్ అలీ, లల్లూ, పెద్ద అహ్మద్, దేవులా, టి. రాము, కొండ శ్రీను, వెంకటనారాయణ, రితీష్, దయాసాగర్, గాడి రమేశ్, మైసన్, అమీర్, ఉమర్, సాధిక్, ప్రభాకర్, ప్రవీణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ ల కల సాకారమైంది...

– నూతన భవనం నిర్మాణం ప్రారంభించడం సంతోషకరం


మెదక్ జిల్లా జర్నలిస్ట్ ల కల సాకారమైందని, మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన భవనం ను ప్రారంభించడం సంతోషకరం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని స్టేడియం దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఎమ్మెల్యే రోహిత్ ప్రారంభించారు. అనంతరం జర్నలిస్ట్ లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు శాలువా కప్పి, మెమోంటో తో ఘనంగా సత్కరించారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరం...

కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరంలాంటిది అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం హావేళిఘణపురం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

# నల్ల పోచమ్మ కృపా కటాక్షరతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





- 6 గ్యారంటీలను ప్రజలకు అందిస్తాం
- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆవుల రాజిరెడ్డి

నల్ల పోచమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని టీపీసిసి నర్సాపూర్ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని తునికి లో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆలయ ఈవో రంగారావు ఆలయ పూజారులు శివప్ప రాజేష్ విగ్నేష్ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈవో రంగారావు ఎమ్మెల్యే రాజి రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తునికి నల్ల పోచమ్మ అంటే కోరిన కోరికలు తీర్చే దయగల తల్లి అని ఆమె కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు పంటలు ఎండకుండా రైతులపై తల్లిదయ ఉండాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజలు అందిస్తామని అన్నారు ఆలయ కమిటీ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించా అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మెదక్ జిల్లా సెక్రెటరీ సయ్యద్ పాషా, నాయకులు శ్రీనివాస్ రెడ్డి ప్రభాకర్ చారి రాయగిరి పాంశేఖర్ భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా ప్రారంభమైన ఎన్వైకే జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్




**మార్చి ప్రజా జ్యోతి రామయంపేట్19**

అట్టహాసంగా ప్రారంభమైన ఎన్వైకే జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ యూత్ కబడ్డీ వాలీబాల్ ఫుట్బాల్ సెటిల్ పోటీల నిర్వహణ,,, క్రీడలు చైతన్య సోపానాలు యువతకు ఆదర్శం,,, వాలీబాల్ లో చెన్నయ్య పల్లి కబడ్డీ విజేత సుతార్ పల్లి ఫుట్బాల్ యువజ్యోతి స్పోర్ట్స్ యూత్,,, బాలికల కబడ్డీ మంజీరా పాఠశాల వాలీబాల్ గుడ్ షెఫర్డ్ నందిగామ,, మెదక్ జిల్లాస్థాయి ఎన్వైకే క్రీడలను ప్రారంభించిన మండల ఎంఈఓ శ్రీనివాస్,,,, మై బారత్ యువ ఉత్సవ్ యువ కేల్ ఉత్సవ్ ఎన్వైకే కేంద్ర క్రీడలు యువజన సర్వీసుల అవేర్నెస్ క్రీడా శాఖ ఆధ్వర్యంలో స్ఫూర్తి కొరకు ఏర్పాటు చేస్తున్న జిల్లా స్థాయి క్రీడల పోటీలో భాగంగా మెదక్ జిల్లా పోటీలను రామాయంపేట పట్టణంలో బాలుర హైస్కూల్ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి ప్రారంభ కార్యక్రమానికి రామాయంపేట మండల ఎం ఈ ఓశ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకు విద్యార్థులకు చైతన్య సోపానాలని అన్నారు ముఖ్యంగా నెహురు యువక కేంద్ర చేపట్టిన అనేక క్రీడా చైతన్య కార్యక్రమాలు జిల్లాలోనే కాకుండా



దేశంలో నలుమూలల కొనసాగుతున్న సిద్దిపేటలోని యువక కేంద్ర కేంద్ర గత 60 సంవత్సరాలుగా యువతకు ఉపాధితో పాటు క్రీడలు చైతన్యాన్ని విజ్ఞానాన్ని అందిస్తున్నాయి అన్నారు జవహర్లాల్ నెహ్రూ యువతకు ఆదర్శంగా స్వాతంత్రం వచ్చి నుండి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు ఆడడం ఆదరించడం ఆరోగ్యానికి మంచిదన్నారు రామాయంపేట పిడి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో పట్టణంలో యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ గత 40 సంవత్సరాలుగా పాటు స్వచ్ఛందంగా క్రీడా శిబిరాలు అనేక క్రీడల్లో శిక్షణఇస్తున్నారన్నారు ఫుట్బాల్లో యువజ్యోతి అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు ముందుకెళ్తున్నారన్నారు ఎన్వైకే క్రీడలను ఎంఈఓ శ్రీనివాస్ వాలీబాల్ కబడ్డీ టాస్ వేసి ప్రారంభించారు మండల పిడి కిరణ్ కుమార్ నాగ చంద్రావు ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ అన్నారు పి ఈటిలు బీరయ్య రమేష్ నిర్వహించారు మొత్తం 30 చెట్లు వివిధ క్రీడల్లో పాల్గొనగా వాలీబాల్ లో చెన్నయ్య పల్లి యూత్ కబడ్డీ సూపర్ గర్ల్స్ కబడ్డీ మంజీరా పాఠశాల వాలీబాల్ గర్ల్స్ నందిగామ గుడ్ షెఫర్డ్ గెలుచుకున్నాయని ఆయన తెలిపారు విజేతలకు నేడు దృపత్రాలు బహుమతులు అందజేస్తారని ఆయన తెలిపారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది
- రాజీవ్ యువశక్తి పథకంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి
- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, మార్చి 19 (ప్రజా జ్యోతి) :**

కిందిస్థాయి కార్యకర్తల పోరాటపటిమతోనే కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగలిగిందని వారందరిని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని కచ్చితంగా వారిని కాపాడుకుంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ అగ్ర నాయకుడు రాజీవ్ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి రేవంత్ రెడ్డి మాట తప్పని నాయకుడు అయ్యాడు అన్నారు. యువత మహిళల అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని, వాటిని వినియోగించుకొని పురోగతి సాధించాలని సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గ




పరిధిలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో బుధవారం బాలానగర్లోని పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ యువశక్తి పథకంలో అర్హులైన కార్యకర్తలందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్టీ వారికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.

# బిఆర్ఎస్వి మాజీ సర్పంచ్లను అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తు అరెస్ట్

**జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ న్యాల్కల్ మండలంలో గల బుధవారం సర్పంచ్ పెండింగ్ బిల్లులు ఇవ్వలని అసెంబ్లీ ముట్టడి కి వెళ్లకుండా ముందస్తు గా హద్నూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల బుధవారం జహీరాబాద్ నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న న్యాల్కల్ మండల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ లను బిఆర్ఎస్ వి నాయకులను అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారు బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, జట్గొండ మారుతీ, చంద్రప్ప, సర్పంచ్ల బిల్లులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం మంచింది కాదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.




# ఉన్నత విద్యాభివృద్ధి కోసమే జీవితం అంకితం .. మల్లారెడ్డి .

భినానులతో కలిసి వేడుకలు జరుపుకుంటున్న MLA మల్లారెడ్డి ,ఆయన సతీమణి కల్పనా రెడ్డి .

కార్యకర్తలు అభిమానుల తోకలిసి డాన్స్ చేస్తున్న MLA మల్లారెడ్డి ,ఆయన సతీమణి కల్పనా రెడ్డి .





**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ 19 (ప్రజా జ్యోతి )..**

ఉన్నత విద్యావంతులను తాయారు చేయడమే తన జీవిత ఆశము అని మేడ్చల్ MLA చామకూర మల్లారెడ్డి అన్నారు బుధవారం బోయినపల్లి అయన నివాసం వద్ద మల్లారెడ్డి ఆయన సతీమణి కల్పన రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు టీంకు గౌడ్ అద్వర్యం లో BRS పార్టీ నాయకులూ కార్యకర్తలు అభిమానులు , ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ గత 49 సంవత్సరాలుగా ఈ ప్రాంతం లో విద్యాభివృద్ధికోసం అనేక విద్య సంస్థలు నెలకొల్పి ఎంతోమంది ఉన్నత విద్యా వంతులను ఈ సమాజానికి అందించనని ఈ ప్రయాణం లో తనకు తోడున్న తన సతీమణి కల్పన రెడ్డి తోనే సాధ్యమైంది అన్నారు .ఒక్కపురుషుని విజయం వెనుక మహిళా వుంటుందనే నానుడి ఎంతనిజమో తన వెనుక తన సతీమణి సహకారం కూడా అంతే ఉందని సంతోషం వ్యక్తం చేశారు . గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఎంపీ, మంత్రిగా సేవలను అందించాను అని. ఈ తరుణం లో పలు విద్య సంస్థలు నెలకొల్పి ఎందరో ఇంజనీర్లను , డాక్టర్లను తయారు చేసేందుకు ఆదేవుడు తనకు అవకాశం కల్పించిందనుకు సంతోషంగా ఉందన్నారు , దేవుడు నాకు ఏమి బాకీలేడని తానే దేవుడికి రుణపడి వున్నాను అందుకే రాబోయే జీవితం మొత్తం ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ వేలాదిమంది డాక్టర్లు ఇంజనీర్లను తయారు చేస్తానని అన్నారు . ఈ సందర్భంగా అభిమానులు ఆ దంపతులను గజమాల పులా దండలతో ఘనంగా సత్కరించారు. ఈ ఆనంద సమయం లో మల్లారెడ్డి అయన సతీమణి కల్పన రెడ్డిలు పాటలతో డాన్స్ చేసి అందరిని అలరించారు . కార్యక్రమంలో కంటోంమ్నెట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, అడ్వొకేట్ సులేమాన్ , BRS నాయకులూ , జగన్ రెడ్డి , అజయ్ యాదవ్ , రణధీర్ రెడ్డి , శ్రీవాణి , రశ్మిత రాజ్ , మేడ్చల్ , కంటోన్మెంట్ నియాజకవర్గాల నాయకులూ , అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు